విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 12 మే 2024 8 పేజీలు

ష్... గప్‌చుప్

- ముగిసిన ప్రచారాలు
- ముడుపుల పంపిణీలో తలమునకలు
- హోరెత్తిన ప్రచారాలు
- విమర్శలు ప్రతివిమర్శలు చేసుకున్న పార్టీ నేతలు

నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకొనే వరకు నిరంతరం డి జే లు, మైకులు,సోషల్ మీడియా వీడియోలు, కార్టూన్లు, ప్రసంగాలు విమర్శలు ప్రతివిమర్శలు అయిన వాళ్ళ ఆదరింపులు కానివాళ్ళ కసురు కోవటాల మధ్య సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. చివరి రోజు ప్రధాన పార్టీల రాజకీయ ప్రచారం తారస్థాయికి చేరింది. విమర్శలు ప్రతి విమర్శలు చేసుకున్న నేతలు ప్రచారాలు ముగియడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు...

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఊదర గొట్టే ఉపన్యాసాలు ప్రధాన పార్టీల నేతలు చంద్రబాబు ప్రజాగర్జన, జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభకు నూతన జవసత్వాలు కూడగట్టుకొన్న ఇండియా కూటమి తరుపున షర్మిల యాత్ర చోటా మోటా నాయకుల ప్రచార యాత్రలు, కుల సంఘాల ఆత్మీయ సమావేశాలు పార్టీలో చేరికలు కండువాల పండు గలు, అటునుండి ఇటు ఇటునుండి అటు కప్పగంతులు. ద్వితీయ శ్రేణి నాయకులను ప్రసన్నం చేసుకోవటంలో అభ్యర్థుల లౌక్యం మధ్య ఎట్టకేలకు ప్రచారానికి ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు నేటితో ముగియటంతో నియోజకవర్గాల పరిస్థితి చిన్నపిల్లల దొంగలాటలో లాగా గప్ చిప్ లాగా ఒక్కసారిగా మారిపోయింది. ప్రచారం ముగియటంతో ఓటర్లను నేరుగా ప్రసన్నం చేసుకొనేందుకు ప్రలోభాల పర్వానికి తెర తీశారు. జిల్లాలో ప్రధాన పోటీ ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైకాపా అభ్యర్థులు పోటీపడటంతో ఇప్పటికే ఓటర్ల కొనుగోలు అంకానికి గ్రామాల్లో తెరతీశారు. ఒకరిపై ఒకరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారంటూ ఆరోపణలకు పదును మిగతా 2 లో ...

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ప్రత్తిపాడు రోడ్ షోలో గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: నియోజకవర్గ పరిధిలోని ప్రత్తిపాడు ప్రధాని రహదారిలో గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి ఇండియా కూటమి బలపరిచిన జంగాల అజయ్ కుమార్ ప్రత్తిపాడులో భారీ రోడ్ షో చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి అంకమ్మ గుడి సెంటర్, పీర్ల చావిడి సెంటర్, ముస్లిం ఏరియాలో భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక బస్టాండింగ్ సెంటర్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గుంటూరు పార్లమెంటు పరిధిలో ఎన్డీఏని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ అహంకారపూరిత మీద దెబ్బ కొట్టాలని ఇండియా కూటమిని గెలిపించి సిపిఐ అభ్యర్థిని పార్లమెంటుకు మిగతా 2 లో ...

విజయ్‌కుమార్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-మచిలీపట్నం : వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి, ప్రజా నాట్యమండలి నాయకుడు స్థానిక సంస్థల నాయకులు కామ్రేడ్ మెరుగ విజయ కుమార్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి పేద బడుగు బలహీన వర్గాల సమ స్యల పరిష్కరిస్తూ పరిశ్రమించిన నాయకుడిని కోల్పోయామని మిగతా 2 లో ...

చంద్రబాబు ప్రలోభాలకు లొంగొద్దు

-జరుగుతున్న మంచిని పాగొట్టుకోవద్దు

-చిలకలూరిపేట ప్రచార సభలో సీఎం జగన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు మోసాలు చెబుతారని.. అధికారంలోకి వచ్చాక మాయలు, మోసాలే ఉంటాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. శనివారం ఉదయం చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో నిర్వహించిన ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి ముందే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు, ఎంపీ అభ్యర్థి పి అనిల్ కుమార్ యాదవ్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 2014లో ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు ఇదే ముగ్గురితో కలిసి కూటమిగా ఏర్పడ్డారని, ఈ ఫాంప్లెట్ మీద చంద్రబాబు నాయుడు స్వయంగా సంతకం పెట్టి.. ముఖ్యహామీలంటూ ప్రతి ఇంటికీ పంపించారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఇందులో చెప్పినవి మిగతా 2 లో ...

'జంగాల'ను గెలిపించాలని విస్తృత ప్రచారం-5

కౌంటింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ బాలాజీ - 2

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు-3

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా భద్రతా ఏర్పాట్లు

- పోలింగ్ కేంద్రాలకు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 13న జరిగే పోలింగ్‌ను ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి హింసాత్మక సం ఘటనలను తావులేకుండా, రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. నగరంలోని సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ మిగతా 2 లో ...

పోలింగ్ కేంద్రాలు కేటాయింపు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సాధరణ ఎన్నికలకు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, అధర్ పోలింగ్ అధికారులుగా నియమించిన ఉద్యోగులను పోలింగ్ కేంద్రాల కేటాయింపుకు శనివారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గముల ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

పంపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు మేడా హనుమంతరావు , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, జిల్లా కార్యదర్శి నాసర్ జి, ప్రత్తిపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎస్ వీరాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి మామిడి అంకమ్మరావు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సిద్ధి రవి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి కుంచాల అంకమ్మరావు, సహాయ కార్యదర్శి గోపిరెడ్డి నాగిరెడ్డి , రైతు సంఘాల నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ అమరలింగేశ్వర రావు, వీరా రావు, వెంకట్రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి రమాదేవి, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

మచిలీపట్నం ప్రజా సంఘం తెలిపారు. స్థానిక శ్రీహరిరావు భవనంలో శనివారం తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ యువజన సమాఖ్య సభ్యులుగా విజయ్ కుమార్ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని, యువజన సంఘంలో వివిధ బాధ్యతలను నిర్వర్తిస్తూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ప్రజానాట్య మండల కళాకారుల ఈడుపుగల్లు సర్పంచ్‌గా రెండుసార్లు ఆయన పదవి అలంకరించారని ఆయన అన్నారు. ఆ గ్రామాన్ని అభివృద్ధిలో ఎంత కృషి చేశారని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యుడిగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో అనేక పోరాటాలలో పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో యర్రంశెట్టి ఈశ్వరరావు, ఓడుగు రత్నకుమారి, ఓడుగు చైతన్యకుమార్ లక్ష్మి, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రలోభాలకు లొంగొద్దు

ఒక్కటంటే ఒక్కటైనా జరిగిందా? ప్రశ్నించారు. రైతు రుణమాఫీపై మొదటి సంతకం చేస్తానన్నారు. మరి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ జరిగిందా? పొదుపు సంఘాల రుణాలన్నీ రద్దు చేస్తానన్నాడు. రూ.14,205 కోట్లు పొదుపు సంఘాల రుణాల్లో.. ఒక్క రూపాయైనా మాఫీ చేశారా?. మూడో ముఖ్యమైన హామీ.. ఆడ బిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు మీ బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నారు. రూ.25 వేల కథ దేవుడెరుగు.. కనీసం ఒక్క రూపాయి అయినా మీ ఖాతాల్లో వేశారా?..అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతి ఇంటికీ ఉద్యోగం అన్నారు. ఉద్యోగం ఇవ్వకపోతే రూ.2 వేలు నిరుద్యోగ భృతి ప్రతి నెలా అన్నారు. అర్హులందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అన్నారు. చంద్రబాబు హయాంలో చంద్రబాబు మీలో ఏ ఒక్కరికైనా కూడా ఒక్క సెంటు స్థలమైనా ఇచ్చారా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. రూ.10,000 కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నారు. చేనేత పవర్ లూమ్స్ రుణాల మాఫీ అన్నారు. విమెన్ ప్రొటెక్షన్ ఫోర్సు ఏర్పాటు చేస్తామన్నారు. సింగపూరుకు మించి అభివృద్ధి అన్నారు. ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ అన్నారు?.. జరిగిందా? ప్రశ్నించారు.

పోలింగ్ కేంద్రాలు కేటాయింపు

తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరు వెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు కార్తీకా, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని)పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలసి ఎన్ఐసీ పోర్టల్ ద్వారా మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఉత్తర్వులను జనరేట్ చేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని 1915 పోలింగ్ కేంద్రాలలో రిజర్వు సిబ్బందితో కలిపి పీవోలుగా 2300 మంది, ఏపీవోలుగా 2300 మంది, ఓపిఓ లుగా 9200 మంది మొత్తం 13,800 మంది ఉద్యోగులకు విధులకు గతంలో కేటాయించిన నియోజకవర్గాల్లో విధులు నిర్వహించాల్సిన పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు, ఎన్ఐసీ డిఐఓ బిమల్ కుమార్, మురళి కృష్ణ పాల్గొన్నారు.

ష్.... గప్ చిప్.!

పెట్టారు. ఒకరిపై మరొకరు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేస్తూనే తమపనిని ఇరు పార్టీల నాయకులు ఒకప్రక్క పూర్తి చేస్తున్నారు. సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమకే ఓటరు ప్రసన్నం కావాలని నిరంతరం పరితపిస్తున్నారు. చోటా మోటా నాయకుల హవాకి సమయం వచ్చేసింది వీడు మానవాడే,వీడు అవతలివాడు అంటూ కనుసైగలతో పనులు చక్కబెట్టేస్తున్నారు చాపక్రింది నీరులా బయటకు ఇతరులపై ఆరోపణలు చేస్తూ తమ పనిని స్థానిక నాయకత్వానికి తమవారి తోడుగా అప్పచెపుతున్నారు. ఇప్పటికే అందరికన్నా తెలివికల ఓటరు అందరి ఆటలు చూస్తూ మార్కులు వేస్తూ ఎవరిని విజేతగా ప్రకటించాలి అని నిర్ణయించుకుని సోమవారం తన తీర్పును వెల్లడించనున్నారు.

ముగిసిన ఎన్నికల ప్రచారాలు.

విశాలాంధ్ర-కూచిపూడి : ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి రాజకీయ పార్టీలు వివిధ రకాలుగాప్రచారాలు కొనసాగించారు. ఈ నేపథ్యంలో గ్రామాలలో మారుమూల ప్రాంతాలకు కూడా రాజకీయ పార్టీల ప్రచారహోరుమైకుల మోతలతో హోరెత్తగా, సోమవారం కొనసాగే ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచారానికి తెరపడటంతో శనివారం సాయంత్రం నుంచి ప్రశాంతంగా మారాయి. అభ్యర్థులు సైతం వారి ప్రచారాన్ని ముగించి తెర వెనక వందనాలు సాగించడంలో నిమగ్నమైనారు. ఒకవైపు అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇంకొక వైపు ఎన్. డి. ఏ.కూటమైనబిజెపి, జనసేన, టిడిపి పార్టీలు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఇండియా కూటమినేతలు మైకులతో, డిజె సౌండ్లతో సాగిన ఎన్నికల ప్రచారాన్నిఊదరగొట్టారు. ఈ అంకం పూర్తవగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు వాళ్ళ ప్రయత్నాలు చేపడుతున్నారు. ఈ నియోజకవర్గంలో 1,84,632 మంది ఓటర్లుఉండగా మహిళలు 95,207 మంది పురుషులు 89, 422 మంది, ఇతరులు ముగ్గురు సోమవారం 232 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కు వినియోగించుకోమన్నారు. అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కైలే అనిల్ కుమార్ రెండవసారి రంగాలలో ఉండగా ఎన్డీఏ కూటమి తరుపున తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా, కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ శాసనసభ్యులు డివై దాస్. తలబడుతున్నారు. అయితేనియోజకవర్గం లోని ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.!!?

పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఎన్నికల మీడియా కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ పోలింగ్‌కు చేసిన ఏర్పాట్లను వివరించారు. శనివారం నిర్వహించిన పోలింగ్ స్టేషన్లకు సిబ్బందిని అనుసంధానించే ర్యాండమైజేషన్‌కు అనుగుణంగా ఆదివారం 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పోలింగ్ పార్టీల ఏర్పాటుతో పాటు నియోజకవర్గాల వారీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీరియల్‌ను పంపిణీ జరుగుతుందన్నారు. పోలింగ్ మెటీరియల్‌కు, సిబ్బందికి ఎలాంటి కొరత లేదని.. 13 వేల మందికి పైగా సిబ్బందిని, మెటీరియల్‌ను తరలించేందుకు జీపీఎస్ అనుసంధానం చేసిన 459 వాహనాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 6 తర్వాత కూడా పోలింగ్ జరిగే అవకాశమున్నందున లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు మొబైల్ ఫోన్లు తీసుకురావొద్దని సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మొదట పార్లమెంటు నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఉంటాయన్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో 17 మంది, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 మంది పోటీలో నిలవడంతో ఈ నియోజకవర్గాల్లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉపయోగించనున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 17 లక్షల 4 వేల వరకు ఓటర్లు ఉండగా.. 16 లక్షల 86 వేల వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా పటిష్ట ఏర్పాట్లు:

జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. గుర్తించిన పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 65-70 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 100 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందన్నారు. ఈవీఎంలకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే 15 నిమిషాల సమయంలో సరిదిద్దేందుకు అనువుగా ఏర్పాట్లు చేశామని.. సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు (ఏఎల్ఎంటీ)లతో పాటు ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు చొప్పున బెల్ ఇంజనీర్లు అందుబాటులో ఉంటారన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీపీ రామకృష్ణ

జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ.. వివిధ శాఖలతో సమన్వయంతో పనిచేస్తోందని, జిల్లా కలెక్టర్ సహకారంతో పకడ్బందీ కార్యాచరణను అమలుచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో 144 సెక్షన్ అమలుతో పాటు అన్ని లిక్కర్ దుకాణాలు మూసివేసి ఉంటాయన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 332 లొకేషన్స్‌ను క్రిటికల్‌గా గుర్తించడం జరిగిందని.. అదే విధంగా 267 లొకేషన్లను శాంతిభద్రతల పరంగా క్రిటికల్‌గా గుర్తించామని.. ఈ ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, నాగాలాండ్ స్పెషల్ పోలీస్ తదితర సిబ్బందిని నియమించనున్నట్లు తెలిపారు. 400 వరకు స్ట్రైకింగ్ ఫోర్స్ పనిచేయనున్నట్లు తెలిపారు. 5 వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది, 13 కంపెనీల ఆర్మ్డ్ ఫోర్స్‌తో పాటు 1,300 మంది ఎన్ఎస్ఎస్, 100 మంది ఎన్‌సీసీ వాలంటీర్లు కూడా సేవలందించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయడంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీస్ కమిషనర్ రామకృష్ణ పేర్కొన్నారు.

కౌంటింగ్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి, వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు.కృష్ణ విశ్వవిద్యాలయంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరిచేందుకు అసెంబ్లీల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటుకు అవసరమైన బార్కేడింగ్ పనులు పరిశీలించి, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాగా, వీటన్నిటిని అనుసంధానించి ఏర్పాటుచేసిన టీవీలలో వీక్షించారు. ఎన్నికల పరిశీలకులు కూడా వీక్షించేందుకు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అభ్యర్థులు వారి ప్రతినిధులు పరిశీలించేందుకు డిస్ప్లే రూములు పరిశీలించి వెంటనే టీవీలు ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ అనంతరం వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల్లో వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా క్వారీ డస్ట్ తో పటిష్టపరచే పనులు పరిశీలించారు.పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేందుకు నియోజకవర్గాల వారి రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ సిబ్బంది తిరిగి వారి ఇళ్లకు వెళ్లేందుకు కేయూ వద్ద తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేసి, ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి లు జి.వెంకటేశ్వరరావు, ఎస్విడి ప్రసాద్, ఏడి సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ(ఆర్టీసీ),ఆర్ అండ్ బి ఈఈ కే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమికే మద్దతు : రాందాస్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో టిడిపి,జనసేన,బిజెపి కలసి ఎన్డీయే కూటమిగా పోటీ చేస్తున్నాయని ఆ కూటమికే మా పార్టీ అర్.పి.ఐ మద్దతు,పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల బ్యాలెట్ లో మన పార్టీ పళ్ళబుట్ట గుర్తుకు బదులు సైకిల్ గుర్తుకు ఓటు వెయ్యాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) కేంద్ర సామాజిక,న్యాయ సాధికారత శాఖ మంత్రి రాందాస్ అత్వాలే పిలుపునిచ్చారు.శనివారం గాంధీనగర్ లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ తిరిగి అధికారంలోకి రావడమని ఖాయమైందన్నారు.ఏపీలో ఆర్థిక పరిస్థితులపై కేంద్రం ఇప్పటికే ప్రకటన చేసింది,ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరుతున్నాం,జగన్ ప్రభుత్వం వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వం పైకి నెట్టాలని చూస్తున్నారన్నారు. సైకిల్,బిజెపి గుర్తుకి ఓటు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ) ఏపి అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

టిక్కెట్ లేని వారి నుండి రూ.3.64 లక్షల జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : టికెట్ లేని ప్రయాణిస్తున్న 604 మంది నుండి రూ.3.64 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో జేనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు ఆధ్వర్యంలో మెగా ఫోర్టెస్ చెక్ నిర్వహించారు. ముందుగా ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకొని, ఇంకా అవసరం మేరకు విస్తరించాటమే కాకుండా భద్రతా చర్యలు చేపట్టి నిత్యం తనిఖి చేయాలని ఆదేశించారు. స్టేషన్‌లోని ప్లాట్‌ఫామ్స్, వెయిటింగ్ హాల్స్,మంచినీటి సరఫరా,పరిశుభ్రత చర్యలు తనిఖీ చేశారు. ప్లాట్‌ఫామ్స్‌పై అన్ని క్యాటరింగ్ స్టాల్స్‌లో ఫుడ్ నాణ్యత,పరిమాణం,మంచినీళ్ళు సీసాలపై తయారు చేసిన తేదీలను పరిశీలించారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యహరించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని స్టాల్ సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం నిడదవోలు, కొవ్వూరు రైల్వేస్టేషన్ లలో జరుగుఉన్న పనులను పరిశీంచారు.అలాగే ఆంధ్ర షుగర్స్ సైడింగ్, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో జరుగుతున్న పనులను కుడా పరిశిలించారు. అంతకు ముందు రైలు నెం.20707 సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వెళ్ళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో కుడా కోచ్‌ల నిర్వహణ,క్యాటరింగ్ భద్రత,పరిశుభ్రత అంశాలను క్షుణ్ణంగా తనిఖి చేశారు.ఈ తనిఖీల్లో టికెట్ చెకింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

2 వేల మద్యం సీసాలు స్వాధీనం

విశాలాంధ్ర-వీరులపాడు: మండల పరిధిలోని వెల్లంకి గ్రామ శివారు ఎర్రగుట్ట వద్ద స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడిలో 50 బాక్సుల్లో తెలంగాణ రాష్ట్రం నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ సత్యన్నారాయణ తెలిపారు. సుమారు 2 వేల మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు, వాటి విలువ రూ.3లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : పోలీన్ కేంద్రాల తాజా పరిస్తితిని సెక్టార్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. మొవ్వమండలంలోని 181వ పోలింగ్ స్టేషన్ నుంచి 197వ పోలింగ్ స్టేషన్ వరకు గల17 పోలింగ్ కేంద్రాలతీరుతెన్నులను పరిశీలించారు. సిద్ధేంద్ర జెడ్పీ ఓరియంటల్ హైస్కూల్ లోని మూడు పోలింగ్ కేంద్రాల బిఎల్ఓలు పి.ఉమామహేశ్వరరావు, ఎం ఖాసిం, ఏ.రామ్ ఫణీంద్ర నుంచి వివరాలు సేకరించి సూచనలు చేశారు.

తెలుగుదేశం ప్రచార బరిలో ఏఆర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): రాజకీయ నాయకుల ప్రచారాలతో ఓటర్లు అనుసంధానమయ్యే విధానంలో విప్లవాత్మకమైన, వినూత్నమైన అగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీని అభివృద్ధి చేశామని ప్రముఖ టెక్ కంపెనీ, 4పాయింట్2 టెక్నాలజీస్ ప్రై. లిమిటెడ్ సగర్వంగా ప్రకటించింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఈ సాంకేతికతను వినియోగించుకుంటున్నారు. ఇది అభ్యర్థుల సందేశాలను కమ్యూనికేట్ చేసేందుకు వీలుకల్పిస్తూ, ఇంటరాక్టివ్ మార్గాన్ని అందిస్తోంది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కృష్ణా జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా లో మొత్తం పోలింగ్ కేంద్రాలు -1686 అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సాధించామని, ఎన్నికల నిర్వహణలో జిల్లా పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలు, ఎన్ఎస్ఎస్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్,ఎక్స్ సర్వీస్ మెన్ల వినియోగిస్తున్నామని, పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో 144 %జ్రాజ% అమలు లో ఉందని, ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటినుండి ఇప్పటివరకు 2611 కేసులలో 10026 మందిని బౌండోవర్ 51 మందిపై నాన్ బెయిలబుల్ వారంట్లు అమలు చేసామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని సోమవారం జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు యంత్రాంగం సమాయత్తమయిందని, ఎంతమంది సిబ్బందిని నియమించాలి అనేది ఇప్పటికే పూర్తి ప్రణాళిక రచించా మనీ,ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా ఉన్నతాధికారితో పాటుగా జిల్లా పోలీస్ అధికారులు శ్రమిస్తున్నా రన్నారు. గత ఎన్నికలలో ఎదురైనా సంఘటనలు గొడవలు, బెదిరింపులు, అల్లర్లు, రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ముందుకు కొనసాగుతున్నారు.2019వ సంవత్సరంలో ఎన్నికల సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని ఏ ఏ ప్రాంతాల్లో అయితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయో ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందిచే పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి విలేకరుల సమావేశం నిర్వహించి పోలీస్ శాఖ పరంగా తీసుకుంటున్న చర్యలు గుర్చి బందోబస్తు గుర్చి వివరించారు.మరో 2 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ పోలీస్ యంత్రాంగం పోలింగ్ రోజున తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు గుర్చి జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా మొత్తం 977 పోలింగ్ లొకేషన్స్ లో 126 క్రిటికల్ లొకేషన్స్,851 నార్మల్ .1686 పోలింగ్ స్టేషన్స్ నందు 322 క్రిటికల్, 1364 నార్మల్ పోలింగ్ స్టేషన్స్. ఇందులో 5 రవాణా సౌకర్యం సరిగా లేని పోలింగ్ లొకేషన్స్ గల, 6 పోలింగ్ స్టేషన్స్ నాగాయలంక మండలంలో కలవు. జిల్లావ్యాప్తంగా 15 చెక్పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ మార్గాల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు, ఆభరణాలు రవాణా కాకుండా చూడడమే కాక, ఎవరైనా అక్రమ రవాణా చేయాలని చూస్తే వారిపై కేసులు నమోదు చేసి, ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా మొత్తంలో ఉన్న 2172 మంది సిబ్బందికి గాను 2064 మంది సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం 160 లైసెన్స్ కలిగిన వెపన్స్ ఉండగా వాటిలో 133 డిపాజిట్ కాగా మిగిలిన 27 బ్యాంకులు, ఇతర సెక్యూరిటీ స్థలాలలో ఉంచడం జరిగింది.ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 18 కేసులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై, 21 ఐపిసి కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పటివరకు సీజ్ చేయబడిన వాటిని పరిశీలిస్తే నగదు-7,23,17,075, మద్యం- 94,30,467 - 464 గంజాయి విలువైన ఆభరణాలు- 1,69,93,843 ఉచిత వస్తువులు- 29,82,135 ఇతర వస్తువులు- 38,040 ఇప్పటివరకు సుమారు 1605 కేసులలో 10,56,90,810 విలువ గలిగిన వాటిని సీజ్ చేయడం జరిగిందని 7 నియోజకవర్గాల్లో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ శాఖ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామాల్లో ఎవరైనా భయాందోళనకు గురిచేసి, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సమయంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై రౌడీషీట్ తెరవడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తుల నుండి 12 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు జిఆర్‌పి సిఐ పి.శ్రీనివాస్,ఆర్.పి.ఎఫ్ సీఐ ఫతే ఆలీ బేగ్ తెలిపారు.శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉన్నతాధికారులు, రైల్వే డిఎస్పీ బి.వి.ఎస్.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రైల్వేస్టేషన్‌లలో జీఆర్‌పి, ఆర్.పి.ఎఫ్ సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.అందులో భాగంగా జి.ఆర్.పి ఎస్ఐ ఖాదర్ హుస్సేన్,ఆర్పిఎఫ్ ఎస్ఐ మకటలాల్ నాయక్,దిలీప్ నేతృత్వంలో ప్రత్యేక టీం రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తుండగా ఉదయం ప్లాట్‌ఫామ్ ఒకటిలో సౌత్ బుకింగ్ వద్ద ఒడిస్సా రాష్ట్రంలోని కందమాల్ జిల్లాకు చెందిన అలోక్ గిగల్(32) కన్ను స్వాము ప్రవీణ్ (25) అనే ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకుని రెండు బ్యాగ్‌లను తనిఖీ చేయగా ఒక్కొక్క బ్యాగ్‌లో 6 కేజీల గంజాయి లభించింది.వారిని విచారణ చేయగా ఒడిస్సా ప్రాంతంలో గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా తమిళనాడులోని మధురైకి తరలించి అక్కడ ఎక్కువ ధరకు చిన్నచిన్న పొట్లాలుగా చేసి విక్రయిస్తామని తెలిపారన్నారు.విశాఖపట్నం నుండి టిక్కెట్ లేకుండా కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడకు చేరుకున్నారు. ఇక్కడ నుండి మరో రైలు కోసం వేచిఉండగా తాము అదుపులోకి తీసుకున్నామన్నారు.నిందులపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి 'జొన్నా'ను గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సీపీఐ కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి మంగళగిరి నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును గెలిపించాలని మహా కాపునాడు నాయకులు పెద్ద అడపా పుల్లారావు

పిలుపు నిచ్చారు. ఈ మేరకు కాపు జేఏసీ, కాపు జాగృతి నాయకులు సంయుక్తంగా శనివారం ఐబిఎన్ ప్రెస్ క్లబ్ భవన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పుల్లారావు మాట్లాడుతూ, మంగళగిరిలో జొన్న శివశంకరరావును గెలిపించి సంచలనం సృష్టించాలని అన్నారు. ఆ బాధ్యత నియోజకవర్గ ప్రజలు తీసుకోవాలని పేర్కొన్నారు. మంగళగిరి లో ప్రజలు అవినీతి మచ్చలేని జొన్న శివ శంకర్ రావును ఎందుకు గెలిపించకూడదని ప్రశ్నించారు. మంచి కమ్యూనిస్టు పార్టీ నేత జొన్న అని ఉద్యమాల కోసం లాఠీ దెబ్బలు తిని జైల్లోకి వెళ్లాడని అన్నారు. 20 సంవత్సరాల పాటు ఉండవల్లి గ్రామ సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేశాడని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తూనే ఉన్నాడని కొనియా డారు. మంగళగిరిలో గత రెండు దశాబ్దాలుగా కాపుల పక్షాన ఏ రాజకీయ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టలేదని కాపు నాయకులు అందరూ జొన్న శివశంకరరావుకు మద్దతు తెలిపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నారా లోకేష్ ను గెలిపిస్తే మంగళగిరి వైపు కన్నెత్తి చూడదని, మురుగుడు లావణ్యని గెలిపిస్తే ఇంటి నుండి బయటికి వచ్చే పరిస్థితి ఉండదని విమర్శించారు. జొన్న శివశంకరరావును గెలిపిస్తే పేద ప్రజల పక్షాన పోరాటం చేసి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అండగా నిలుస్తాడని అన్నారు. కాపు జేఏసీ కాపు జాగృతి రాష్ట్ర నాయకులు మార్కండేయులు, కాపు జాగృతి కాపు జేఏసీ నాయకులు దాసరి దుర్గా మల్లేశ్వరరావు, తాడికొండ వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు విజయవాడ, విష్ణువర్ధనరావు వీధి, డోర్ నెం. 40-13-4 కాపురస్తులు (లేటు) కాపూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు మాధవ శర్మ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ది.29-04-2024న సాయంత్రం 5.00 గం.లకు విజయవాడ ఆటోనగర్ నుండి సిటీ బస్సు దిగి కొంత దూరం ప్రయాణించిన తరువాత నా క్లయింట్ తన వద్ద వున్న కవరు సరిచూసుకోగా అందులో తన వద్ద ఉన్న కాపూరి కృష్ణయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు గారికి విజయవాడ గుణదల సబ్ రిజిస్ట్రార్ ద్వారా రిజిస్టరు అయిన దస్తావేజు నెం.1315/2006, ది.12-04-2006కి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు కనిపించలేదు. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాను సంప్రదించి వారికి అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ దస్తావేజులు ఉపయోగించి ఇతరులు ఎవరైనా మోసపూరితమైన వ్యవహారం చేసినచో వారిపైన నా క్లయింటు చట్ట పూర్వక చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

అగ్నిహోత్రం శ్యామ కృష్ణ కమల సాయి
హౌస్ నెం.201, 4వ లైన్, శ్రీనివాస నగర్, బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008
సెల్: 9550446659

ది.11-05-2024 విజయవాడ

పని చేసే వారికి పట్టం కట్టండి

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు
- నియోజకవర్గాన్ని చుట్టేసిన బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ: పని చేసే వారికే నియోజక ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కేటేశ్వరరావు అన్నారు. ప్రచారం చివరి రోజై శనివారం నియోజకవర్గం మొత్తాన్ని చుట్టేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 22 డివిజన్‌లలో పర్యటించే ప్రజానీకాన్ని ఓట్లు అభ్యర్థించటం జరిగిందని వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. గతంలో తాను రెండు పర్యాయాలు కార్పొరేటర్‌గా పని చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించటం జరిగిందన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయటానికి శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కు రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నా రోడ్లు అభివృద్ధి, పంజా సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ తూర్పు వైపుకు ఫైఓవర్ నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని, యువజనలకు కోసం విద్యాధరపురం ప్రాంతంల స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కొంత మంది ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా డబ్బులతో ఓట్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల మధ్య ఉండే తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగతంగా కలవని ప్రజానికం అన్యదాభావించక తనను ఆశీర్వదించాలని కోరారు. ఉదయం భవానీపురం దర్గా సెంటర్ వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ ప్రారంభమైన బైక్ ర్యాలీ స్వాతి థియేటర్, శివాలం, చర్చ్ సెంటర్, ఊర్మిళానగర్, సితార, కబేళా, పాలప్యాక్టరీ చిట్టినగర్, జోడుబొమ్మల సెంటర్, నెహ్రూబొమ్మ సెంటర్ మీదుగా లెనిన్ భవన్ వద్దకు చేరుకుంది. భోజన విరామం అనంతరం గాంధీనగర్ కరుణా హొటల్ వద్ద ర్యాలీ ప్రారంభమై పెజ్జోనిపేట, ఎర్రకట్ట, పాతరాజరాజేశ్వరిపేట, నైజాంగేటు, వించిపేట, పంజా సెంటర్, కొమలావిలాస్ మీదుగా లెనిన్ భవన్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అభ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు, ఆంధ్రప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు ఎస్‌కే.నజీర్, విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడిపైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలకు ప్రత్యేక వింగ్ : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఉద్యోగులకు సమర్థవంతమైన సేవలను మరింత పెంచి అందజేయటమే కాకుండా ఇతరులకు ఉద్యోగుల సమాచారం వెళ్ళకుండా ఉండటానికి పర్సనల్ విభాగంలో స్ట్రాటజిక్ వింగ్‌ను ప్రారంభించటం అభినందనీయమని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. డివిజన్ కార్యాలయంలో పర్సనల్ విభాగంలో దాని పరిపాలనా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి మెరుగుపరచడానికి సిబ్బంది విభాగంలో వ్యూహాత్మక విభాగాన్ని స్ట్రాటజిక్ వింగ్‌ను డిఆర్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యూహాత్మక విభాగం నిర్వహణ విధులను క్రమబద్ధీకరించడానికి, ఉద్యోగులకు సేవలను సమర్థవంతంగా అందించడానికి,వారి సంక్షేమాన్ని నెరవేర్చడానికి ప్రత్యేక పని పరిస్థితులు, గోప్యతను నిర్వహించడానికి సిబ్బంది విభాగం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ అధికారి కట్టా అనంద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సాయం

విశాలాంధ్ర-విజయవాడ: అన్న సంతర్పణ సమితి నిత్య అన్నదానం ట్రస్ట్ వారు అక్షయ తృతీయ సందర్భంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్, కొత్తవంతం సెంటర్ వద్ద అన్నదానంతోపాటు, పెరుగన్నం, మజ్జిగ, చల్లటి మంచినీళ్లు, చెప్పులు విసన్ కర్రలు, గొడుగులు, పేదవారికి, వృద్ధాశ్రమానికి కావలసిన నిత్యవసర సరుకుల కిట్లు, వికలాంగులకు చేతి కర్రలు, 10వ తరగతిలో అత్యుత్తమమైన మార్కుల వచ్చిన కొంతమంది పిల్లలకు ప్రశంసా పత్రాలు తదితర కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గుండు దిలీప్, కార్యదర్శి పీఎస్ఆర్ మూర్తి, కోశాధికారి రాధాకృష్ణ, చిట్టూరి కుముదాకర్, జూలూరు గుప్తా, కాశి విశ్వనాథ్, గుర్రం శ్రీనివాస్, నరేంద్ర, రామమూర్తి కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

బాబూరావు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్ నగర్‌లోని వివిధ డివిజన్‌లలో ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇతర కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు రాజ్యాంగ పరిరక్షణ హక్కుల పోరాట కమిటీ ప్రత్యేక హెూదా సాధన కమిటీ ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈనెల 13న జరిగే పోలింగ్ రోజు సీపీఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావుకు ఓటు వేసి విజయం చేకూర్చాలని ఇతర పార్టీల నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం,సీపీఐ, కాంగ్రెస్, అమ్‌ఆద్మీ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా నూతన కార్యవర్గం పనిచేసి నగరశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని ఎన్జీవో సంఘ యన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఎపి ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ లో కార్యవర్గ సభుల పదవులకు ఎన్జీవో హెూంలో కో -ఆప్షన్ విధానం లో ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో నగర నూతన అధ్యక్షుడుగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన సివిఆర్ ప్రసాద్ (మలేరియా) బి. రాజశేఖర్ (సహకార)సహాధ్యక్షులుగా, ఎస్ కే నజీరుద్దీన్ (జలవనరులు) కార్యదర్శిగా, వి.శ్రీనివాస్ (వ్యవసాయశాఖ)కోశాధికారిగా ఎం.శ్రీనివాస్ (పంచాయితీ రాజ్)సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో ఇదే పదవులు నిర్వహించిన నాయకులు వేర్వేరు జిల్లాలకు బదిలీ కావడంతో ఈ ఎంపిక చేసామన్నారు.రాష్ట్రంలోనే విజయవాడ నగర కార్యవర్గం అత్యధిక సభ్యులతో ఉన్న కార్యావర్గాల్లో ఒకటని వివరించారు. ఈ పదవులకు ఎంపిక చేసిన ఈ నాయకులు గతంలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న విజయవాడ వంటి నగరంలో ఎంతోమంది ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఈ నూతన నాయకులపై ఉందన్నారు. జిల్లా కార్యవర్గం ఎంపిక చేసిన ఈ నూతన నాయకత్వం ద్వారా విజయవాడ సంఘం పేరు ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా పనిచేయాలని కోరారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన నేతలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన పదవులలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవాడ నగర విభాగ ఎన్జీవో సంఘం పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేస్తామన్నారు. తమ సంఘంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర శాఖ మాజీ అధ్యక్షులు జి.నారాయణరావు ,సత్యనారాయణ రాజారావు జె.స్వామి జిల్లా నగర కార్యవర్గ సభ్యులు వివిధ శాఖల ఉద్యోగుల పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

ఎన్నికల విధుల్లో చిత్తశుద్ధి, నిజాయితీ, నిష్పక్షపాతం ముఖ్యం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్ఠికి కీలకమైన ఎన్నికల విధుల్లో అధికారులు చిత్తశుద్ధి, నీతి, నిజాయితీ, నిష్పక్షపాతం, ధర్మబద్ధ వేఖరితో నిర్వహించే విధుల వల్ల భావితరాలకు స్వచ్ఛమైన ప్రజాస్వామ్య ఫలాలు అందించగలమని ఏపీ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆధ్వర్యంలో శనివారం ఏపీ స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏడీజే శంఖబ్రత బాగ్చీ, జిల్లా జనరల్ అబ్జర్వర్లు మంజూ రాజ్‌పాల్, నరీందర్ సింగ్ బాలిబీ, విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు జస్టిన్, అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌరభ్ శర్మ, మధన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా మాట్లాడుతూ నిబద్ధత, పటిష్ట భద్రత, బందోబస్తుతో శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించవచ్చన్నారు. కులం, మతం, రాజకీయాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా భారతమాతకు, సమాజానికి సేవచేస్తున్నామనే ఉన్నత భావంతో విధులు నిర్వహించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులపై తక్షణ స్పందనతో మంచి ఫలితాలు వస్తాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవటంతో పాటు అసాంఘిక శక్తుల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించాలని ఆదేశించారు. తొలుత కలెక్టర్ ఈ నెల 13న పోలింగ్ నిర్వహణకు చేసిన ఏర్పాట్లు, జిల్లాలో ఓటర్లు, పోలింగ్ సిబ్బంది నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సీఏపీఎఫ్ యేతర చర్యలు వివరించారు. ఈ నెల 12న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల సామగ్రి పంపిణీని పోలింగ్ అధికారులు, సిబ్బందికి అందించి జీపీఎస్ ట్రాకింగ్ వాహనాల్లో పోలీస్ భద్రత మధ్య పోలింగ్ స్టేషన్లకు చేర్చనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో శ్రీనివాసరావు, 16 విభాగాల నోడల్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం

సీపీఐ రాష్ట్ర నాయకులు కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఇండియా కూటమి గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ని గెలిపించాలని కోరుతూ శనివారం ఫిరంగిపురంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కేవీవీ ప్రసాద్, తాడికొండ ఏరియా కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, వెంకట రెడ్డి, సీపీఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి మస్తాన్‌వలి, ఎస్ఎమ్ భాషా, సీపీఎం నాయకులు అంకమ్మరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర-పొన్నూరు: బాపట్ల పార్లమెంటు పరిధిలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జంగాల విజయకుమార్ కుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పొన్నూరు రూరల్ మండలంలో మాచవరం, కొత్తపాలెం, మూలుకుదురు గ్రామాలలో పొన్నూరు పట్టణంలో సుబ్బారాయుడు వీధి ఇస్లాం పేట, పచారి బజారు, బస్టాండ్ సెంటర్, ఐలాండ్ సెంటర్, బాపట్ల రోడ్డు, 16వ వార్డు, కూరగాయల మార్కెట్ తదితర కూడళ్ళలో సీపీఐ రాష్ట్ర నాయకులు, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బాపట్ల జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, గౌస్, నవీన్, తిరుపతయ్య, రమణమ్మ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జీవీకు మద్దతుగా లీలావతి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అయిదే ళ్లలో రాష్ట్రంలోని ప్రతి మహిళకు కనీసం రూ. లక్షకు పైనే సాయం అందు తుందన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి లీలావవతి అన్నారు. 1. 18ఏళ్లు నిండిన ప్రతిమహిళకు నెలకు ఇచ్చే రూ. 1500 సాయమే ఏడాదికి రూ. 18, అయి దేళ్లకు రూ. 90వేలు వస్తాయన్నారు ఆమె. మిగిలిన పథకాల ద్వారా అందే దీనికి అదనం అన్నారామె. పింఛను మొత్తాన్ని ఇప్పటికే రూ. 1000 పెంచిన చంద్రబాబు జూలై-1 న ఏప్రిల్ మొదలు బకాయిలతో కలిపి రూ. 7వేలు ఇస్తారని అంతా గమనంలో పెట్టుకోవాలన్నారు. శనివారం వినుకొండ ఇందిరానగర్, శ్రీనివాస్ నగర్, తన భర్త జీవీ ఆంజనేయులుకు మద్దతుగా లీలావతి విస్తృత ప్రచారం నిర్వహించారు. కేవలం సంక్షేమ పథకాలే కాకుండా మన ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. రాష్ట్రంతో పాటు వినుకొండను రక్షించుకోవాలంటే తెలుగు దేశం కూటమిని ఆదరించాలని, జీవీను, లావు శ్రీకృష్ణదేవరాయలును ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం జగన్‌ను రాజకీయాల నుంచి వెలివేయాలి : యరపతినేని

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తల్లి చెల్లి పై వ్యక్తిత్వం హరించే విధంగా సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెట్టించి వైశాచిక ఆనందాన్ని పొందినటువంటి కీచకుడు జగన్మోహన్‌రెడ్డి అని, ఇటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రి పదవి నుంచి, రాజకీయాల నుంచి, సమాజం నుంచి వెలివేయాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం కార్యాలయం నందు శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసీ సస్పెండ్ చేసిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి క్రింది స్థాయి అధికారులకు ఫోన్ చేసి మరలా వచ్చేది వైసీపీ ప్రభుత్వం అని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయం అని చెబుతూ అన్ని విధాలుగా సహకరించాలని ఆదేశాలిస్తు న్నారని ఆరోపించారు. మే 13న జరగనున్న ఎన్నికలలో గురజాల నియోజకవర్గం నుంచి తనను, పార్లమెంటు అభ్యర్థిగా శ్రీకృష్ణదేవరాయలను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా నియోజకవర్గ ప్రజలకు మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు.

'జంగాల'ను గెలిపించాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం సివిల్ సప్లై గోడౌన్ నుండి బస్టాండ్, పోత్తూరు వారి తోట, గుంటూరు వారి తోట, మీదగా కొత్తపేటలో సివిల్ సప్లై యూనియన్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, యూనియన్ జిల్లా కార్యదర్శి రావుల అంజిబాబు, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, డేవిడ్, ప్రభుదాసు, సురేష్, నాగరాజు, భాగ్యరావు, నాగేష్ పాల్గొన్నారు.

కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో : ఇండియా కూటమి కాంగ్రెస్, సీపీఎం, ఆమ్ఆద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి

కోట మాల్యాద్రి ఆధ్వర్యంలో శనివారం స్థానిక నగరంపాలెం దర్గా పరిసర ప్రాంతంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, సీపీఐ నగర కౌన్సిల్ సభ్యులు కోట్ల మరియదాసు, ఏఐటీయూసీ నాయకులు లింగిశెట్టి శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి పాములు, వంకాయల పాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జంగాలను పార్లమెంటుకు, గోపాల్‌ను అసెంబ్లీకి పంపించాలి

విశాలాంధ్ర-తెనాలి: రేపు (13వ తేదీ) జరగబోవు ఎన్నికల్లో పార్లమెంటుకు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి-కొడవలి గుర్తుపైన, అసెంబ్లీకి సీపీఐ (యం.యల్) లిబరేషన్ అభ్యర్థి గోపాల్‌కు మూడు నక్షత్రాల జెండా గుర్తుపైన ఓటు ముద్రలు వేసి గెలిపించాలని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జరిగే అవినీతి అక్రమాలు ల్యాండ్, శాండ్ భూకబ్జాలు గత 5ఏళ్ళలో నరేంద్రమోడి కనిపించకపోవడం విచారకరమని ఆయన పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి హామీలు ఇవ్వక పోవడం శోచనీయమని తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు సమావేశాల్లో మాట్లాడారు. పట్టణంలో వార్డులలో అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఇంటింటికి కరపత్రాలను పంచారు. పట్టణంలో ప్రజలు నివశించే కూడలిలలో కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను వివరించారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలంటే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఆటో వర్కర్స్, డాల్‌మిల్ వర్కర్స్, కమీషన్ మర్చంట్ ముఠా కార్మికుల ప్రాంతాలకు వెళ్ళి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్, జిల్లా ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాశం వెంకటేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

తెనాలి : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు 13వ తేదీ దగ్గరపడటంతో శనివారం పట్టణంలో నియోజకవర్గంలో పార్టీల వారు విస్తృత ప్రచారం గావించారు. ఎలక్షన్ కమీషన్ రూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు ప్రచార కార్యక్రమాన్ని అన్నిపార్టీల వారు నిలిపివేశారు. వివిధ పార్టీల వారు తమ అభ్యర్ధులను గెలిపించాలని గ్రూపులు గ్రూపులుగా ప్రచారం ఉధృతంగా కొనసాగించారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్ధులు సుడిగాలి పర్యటన చేశారు. గ్రామ, పట్టణ నాయకులు కార్యకర్తలు హడావిడిగా తమ అభ్యర్ధులకు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్లను తమ అభ్యర్ధులకు ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. ఓటర్ల చుట్టూ ప్రదక్షణలు చేయడం జరిగింది.

ఎర్రజెండా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ గుంటూరు పార్ల మెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను గెలిపించాలని ఆత్మ కూరు గ్రామంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో శనివారం ఇంటింటికి తిరు గుతూ కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమ్యూ నిస్టు పార్టీ నాయకులు చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ జంగాల అజయ్‌కుమార్‌కు ఓటు వేయాలంటే కంకి కొడవలి గుర్తుపై, సీపీఎం మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేయాలి అంటే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎర్రజెండా పార్టీలను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేసి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గజవల్లి వెంకటకృష్ణ, బి శ్రీనివాసరావు, నరసింహారావు, మరియదాసు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు ఓటేస్తేనే న్యాయం జరుగుతుంది

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరిని సొంతం కుటుంబంలా చూసుకున్న వ్యక్తి నారా లోకేష్ అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. మంగళగిరిలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ మేం ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు లోకేష్‌కు ఓటేస్తేనే న్యాయం జరుగు తుందని ఇక్కడి ప్రజలు ఘంటా పథంగా చెబుతున్నారు. నారా లోకేష్ 80 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తారన్నారు. నాలుగున్నరేళ్లుగా మంగళగిరిలో లోకేష్ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నూతన వధూవరులకు పెళ్లికానుక, అన్నా క్యాంటీన్, తోపుడు బండ్లు, కుట్టుమిషన్‌లు, రాట్నాలు అందించారు. ఎవరైనా చనిపోతే మట్టిఖర్చులకు సాయం వంటి అనేక విధాలుగా అండగా నిలిచారు. పార్టీలకతీతంగా కష్టాల్లో ఉన్నవారికి సాయం చేశారు.

కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జోరుగా ఆఖరి రోజు ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తన ఎన్నికల ప్రచారాన్ని విభిన్న శైలిలో నిర్వహించారు. ఉదయం ఎన్టీఆర్ గార్డెన్లో ఉదయపు నడకకు వచ్చిన పట్టణ ప్రముఖులతో ఆయన మమేకమ య్యారు అనంతరం రహదారులు వెంట కాలినడకన పయనిస్తూ చిరు వ్యాపారులను పలుకరించారు. దోశలు వేస్తూ టీ తయారు చేస్తూ సందడి చేశారు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పండ్ల వ్యాపా రులను కొబ్బరి కాయలు తదితర నిత్యవసర వస్తువులను విక్రయించే సామాన్య వర్తకులను ఆయన పలుకరించారు. సోమవారం జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని మీ సేవకులుగా మేము పని చేస్తాంమాన్నారు. సంక్షేమం, అభివృద్ధితో మీ రుణం తీర్చుకుంటానన్నారు.

ఎన్డీఏ కూటమిని గెలిపించాలి : చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించాలని నరసరావుపేట టీడీపీ అభ్యర్థి డాక్టర్ అరవింద్ బాబు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం ఎన్డీఏ కూటమి, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి నుండి నరసరావుపేట వరకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ అరవింద బాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ ట్రాక్టర్, టు వీలర్‌తో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాను ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నరసరావుపేట పార్లమెంటుతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు గెలుపొందామన్నారు. ర్యాలీ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతులు, పూలమాలతో స్వాగతం పలికారు.

పోలింగ్ స్టేషన్‌లలోకి సెలఫోన్లు అనుమతించబడవు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పోలింగ్ స్టేషన్‌లలోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి అన్నారు. జిల్లాలో సాంకేతిక సమస్యల వలన గాని, ఎటువంటి అల్లర్లు, గొడవలు వలన గాని రీ-పోలింగ్ ప్రక్రియ జరగకుండా చూడడమే ముఖ్య కర్తవ్యమని ఆయన అన్నారు. జిల్లాలో 1929 పోలింగ్ స్టేషన్లో 557 సమస్యత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని సదరు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో జాగ్రత్తగా విదులు నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాకు 18 కంపెనీల కేంద్ర బలగాలు వచ్చాయని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులకు సెక్టార్ అధికారుల ఫోన్ నెంబర్లు, క్విక్ రెస్పాన్స్ టీముల ఫోన్ నెంబర్లు, అవసరమైన వారి ఫోన్ నెంబర్ లు అందుబాటులో ఉండాలన్నారు. పోలింగ్ ఆఫీసర్ ఐదు గంటల యాభై ఐదు నిమిషాలకు పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి గేటు వద్ద 6:00కు గేట్లు మూసివేయబడతాయని ప్రకటన చేయవలసిన అవసరం ఉందని గేట్లు మూసివేసే ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని ఆయన సూచించారు.

పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 13 జరగనున్న పోలింగ్‌కు గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ మెటీరియల్ పంపిణీకి ఏసి కాలేజిలో ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆదివారమ ఉదయం 7 గంటల నుండే పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శనివారం ఏసి కాలేజిలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాలో వైన్స్‌లు, బార్లు మూడు రోజులపాటు మూసివేత : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బార్లు, వైన్స్‌లను సీజ్ చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివ శంకర్ ప్రకటించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సీజ్ చేసామని, తిరిగి 13న సోమ వారం సాయంత్రం ఏడు గంటల తరువాత సీల్ తీస్తామని అన్నారు. అక్రమ మద్యం నిలువలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర-ఈపూరు: ఒక యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండలంలోని శ్రీనగర్ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామ సమీపాన ఉన్న కోళ్ల ఫారం వద్ద ట్రాన్స్ ఫారం కు ఫీజులు వేస్తుండగా గ్రామానికి చెందిన వేము పరమేశ్వర రెడ్డి (26) విద్యుత్ షాక్ తగిలి అక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇరువురు సంతానం కలరు. ఘటనా స్థలానికి ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సరైన అభ్యర్థికి ఓటు వేద్దాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఓటు ఎంతో పవిత్రమైందని, ఓటు వేసే ముందు అన్నీ ఆలోచించి సరైన అభ్యర్థికి ఓటు వేద్దామని వివిధ రంగాల పెద్దలు, మేధావులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఓటర్ల చైతన్య కార్యక్రమంలో అవగాహన సంస్థ రూపొందించిన రెండు ఓటరు చైతన్య కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రముఖ అంతర్జాతీయ రాజకీయ విశ్లేష కులు గూడవల్లి నాగేశ్వం రావు మాట్లాడుతూ విజ్ఞులు, మంచివారు దూరంగా ఉండి ఎన్నికల గురించి పాలన గురించి పట్టించుకోకపోతే అందుకు వారికి పడే శిక్ష దుర్మార్గుల దుష్ట పాలనను 5సంవత్సరాల పాటు అనుభవిస్తూ నిరం తరం వేదనపడటమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సీనియర్ ఇంజనీర్ ఎన్. సదాశివం మాట్లాడుతూ పేదల సమాధుల పై భవంతులు నిర్మించుకున&్న మాయగాళ్లు వేల కోట్లకు పడగలెత్తిన వారు ఓట్లు అడుగుతున్నారని, అటు వంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, బిళ్ళా అశోక్, సంగీత విధ్వాంసులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, P NALINI (Old Name), W/o. SHIVANAGESWARARAO KODURI, Resident of Door No.2-63, Boddurayi Street, Tubadu, Guntur District - 522234, Andhra Pradesh. I have changed my name as PASAM SAI NALINI (New Name) W/o. SHIVANAGESWARARAO KODURI. Hereafter my name is known as PASAM SAI NALINI (New Name) S/o. SHIVANAGESWARARAO KODURI.

పదేళ్ళుగా జీవీ, మక్కెన త్రాగునీటి సమస్య పరిష్కరించలేదు : బొల్లా

విశాలాంధ్ర-వినుకొండ: ఈ ఐదేళ్లలో పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కరించడంతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశామని, నిలిచిపోయిన పనులను పూర్తి చేసేందుకు ఈనెల 13న, జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ఫ్యాను గుర్తుకు ఓటేసి అలాగే పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. శనివారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం వరకు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రజలు ఎంతో ఆదరించారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, ప్రజలు మక్కువ పెంచుకున్నారని బొల్లా అన్నారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా చేసిన జీవి ఆంజనేయులు అంతకుముందు ఎమ్మెల్యేగా చేసిన మక్కెన మల్లికార్జునరావు పట్టణంలో కనీసం త్రాగునీటి సమస్య పరిష్కరించలేకపోయారన్నారు. అలాగే మంచినీటి చెరువులను చేపల చెరువులుగా వాడుతున్న క్రమంలో తాను అడ్డగించినందుకు మక్కెన టీడీపీలో చేరి, నేడు నోటికి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నాడని బొల్లా అన్నారు. 13న పోలింగ్ రోజు టీడీపీ వారు అరాచకాలు సృష్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, వీటన్నింటిపై పోలీసు ఉన్నతాధికారులకు. ఎలక్షన్ కమిషన్‌కు తాము తెలియపరచనున్నట్లు పోలింగ్ రోజు వినుకొండకు అదనపు పోలీసు బలగాలను పంపాలని తాము కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ సీనియర్ న్యాయవాది, ఎం ఎన్. ప్రసాద్, జెడ్పీటీసీ స్వేనోం పాల్గొన్నారు.

ఉప్పొంగిన జనసంద్రం మారిన నరసరావుపేట రోడ్డు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఎన్నికల చివర రోజున నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు కృష్ణదేవ రాయలు సత్తెన పల్లి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ చివరి రోజు ప్రచారం ఉవ్వెత్తున సాగింది సత్తెనపల్లి పట్టణంలో నుండి నరసరావుపేట వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ట్రాక్టర్ల ప్రదర్శన విశేష ంగా ఆకట్టుకుంది మధ్య అశేష జన వాహిని మధ్య లావు శ్రీకృష్ణదేవరాయలు కన్నా లక్ష్మీనారా యణ ప్రజలకు అభివాదం చేస్తూ రానున్న ఎన్నిక లలో ఎన్డీఏ కూటమిని గెలిపించాలని అభ్యర్థించారు. అభి వృద్ధి సంక్షేమం సత్తెనపల్లి సమగ్ర అభివృద్ధికి తమను గెలిపించాలని కోరారు. నరసరావు పేట పార్లమెంటు పరిధిలో రైతులకు చివరి ఎకరాకు నీరు అందించే బాధ్యత తనదన్నారు వరికపూడి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమే తన ధ్యేయమని లావు పేర్కొన్నారు. పేరేచర్ల కొండ మోడు ప్రధాన రహదారి పూర్తి చేయడం కొరకు కృషి చేస్తా అన్నారు. కన్నా లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ అచ్చంపేట రోడ్డు రైల్వే గేట్ పైవంతర నిర్మా ణం కొరకు సత్తెనపల్లి సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు నరసరావుపేట పార్లమె ంట్ అభ్యర్థిగాలావు కృష్ణ దేవరాయలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారి ఇరువురు ప్రజలను కోరారు సత్తెనపల్లి నుండి నరసరావుపేట వెళ్లే 20 కిలోమీటర్ల రహదారి మొత్తం పసుపు జెండాలతో జనసేన బిజెపి జెండాలతో నిండిపోయింది. చివరి రోజున ఉవ్వెత్తిన నిర్వహిం చిన ర్యాలీ ప్రజలను ఉత్సాహపరిచింది.

వైసీపీ అభ్యర్థిని ఓడించండి

విశాలాంధ్ర-మంగళగిరి: మాజీ ఎమ్మెల్యే కమల కుమార్తె, ఎమ్మెల్సీ కోడలు మంగళ గిరి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య ఓడించాలని మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు ఓటర్లను కోరారు. మంగళగిరి నగరం లోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుర్రం రామారావు మాట్లాడారు. మా దళితులూ, మా ఎస్సీలు అని చెప్పుకునే జగన్ దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేసి 28 మందిని హత్య చేసిన సంఘటనలపై కనీసం ఖండన కూడా జగన్ ఇవ్వలేదు అని రామారావు మండిపడ్డారు. లక్షల కోట్లు దోచుకుని దళితులను అణచివేసిన జగన్‌కు ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఓడించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు భాగ్య రాజు, ప్రకాష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా మరియు పట్టణం, చంద్రమౌళినగర్, 1వ లైను, మయూరి కృష్ణ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం:304 కాపురస్తులు కుందూరు వీరారెడ్డి గారి కుమార్తె సుభద్ర గారి అనుమతి పొంది యావన్మందికి తెలియజేయు బహిరంగ ప్రకటన. ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని మా క్లయింట్ ది:31-01-2015వ సం॥న నాగోతు బాలరాజు గారి భార్య విమల గారి నుండి కొనుగోలుచేసి గుంటూరు సబ్ రిజిస్ట్రారు గారి ఆఫీసు నందు మాక్లయింట్ తన పేరిటకు విక్రయ దస్తావేజు వ్రాయించుకోవడమైనది. దస్తావేజు నెం:1154/2015, తదాది నాటి నుండి దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తి మాక్లయింట్ స్వాధీన అనుభవములో ఉండి పూర్తి హక్కులతో అనుభవించుచున్నారు. అయితే సదరు నాగోతు విమల గారు దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని మా క్లయింటు విక్రయించినప్పటికీ, దురద్దేశ్యపూర్వకంగా ది:01-11-2017న సైదం నాగేశ్వరరావు గారి కుమారుడు వేణుగోపాలరావుగారికి దిగువ తెలిపిన బి-షెడ్యూల్ ఆస్తిలో నాలుగు చదరపు గజము లను విక్రయించి మహారాజశ్రీ నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో విక్రయదస్తావేజును వ్రాయించి ఇవ్వడమైనది. దస్తా వేజు నెం:6633/2017. సదరు విషయం తెలిసిన వెనువెంటనే మా క్లయింట్ మహారాజశ్రీ గుంటూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు దావా వేసియున్నారు. ఈ మధ్య కాలంలో మా క్లయింట్ దృష్టికి తెలియవచ్చినది ఏమనగా సదరు నాగోతు విమల మరియు సైదం వేణు గోపాలరావులు ఇరువురు కలసి దురుద్దేశ్యపూర్వకంగా వేరొకరికి అమ్మజూపుచున్నారని తెలియ వచ్చినది. వారితో ఎవరైనా ఏ విధమైన లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవని అట్టివారిపై మాక్లయింట్ తీసుకొను చట్టపరమైన చర్యలకు భాద్యులు కావలసి ఉంటుందని, అదే విధముగా నాగోతు విమల మరియు సైదం వేణుగోపాలరావులు జరుపు అక్రమ లావాదేవీలకు మాక్లయింట్ బద్దురాలు కాజాలదని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

షెడ్యూల్-ఎ:గుంటూరు డి॥ & సబ్.డి॥ యిలాకా జి.యం.సి. ఏరియా, లక్ష్మీపురం, 1వ లైను నందలి మునిసిపల్ పాత వార్డు నెం:2, బ్లాకు నెం:1, టి.యస్.నెం:4/3, అసెస్మెంట్ నెం:4671, కొత్త అసెస్మెంట్ నెం: 4671/19, డోర్ నెం:5-86-35 గల విజయ టవర్స్, అపార్టుమెంట్ బిల్డింగ్ గల స్థలమునకు హద్దులు:తూర్పు అ.60లు వెడల్పు గల రోడ్డు, అ.89-3లు,దక్షిణం: అ.40లు వెడల్పు గల రోడ్డు అ.81లు, పడమర:ఈ ఆస్తి ప్రహరి గోడ హద్దు, అ.80, ఉత్తరం: డా॥హరి రామ్ సింగ్ గారి ఆస్తి హద్దు, అ.121-3లు,ఈ హద్దుల మధ్య చ.గ.899-5లు లేక సరియగు చ.మీ752-09లు.ఇందలి.

షెడ్యూల్-బి:సదరు పైషెడ్యూలు దాఖలా చ.గ.899-5లు లేక సరియగు చ.మీ.752-09లు స్థలములో అవిభాజ్యపు అనిర్దిష్టపు చ.గ.32లు లేక చ.మీ.26.75లు స్థలము, సదరు స్థలమునకు కేటాయించబడి నిర్మించబడినట్టి విజయ టవర్స్ అపార్టుమెంట్ నందలి థర్డ్ ఫ్లోర్ లోని అసెస్ మెంట్ నెం:16523రు గల ఫ్లాట్ నెం:302రునకు హద్దులు:తూర్పు: ఓపెన్ టు స్కై,దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర:ఫ్లాటు నెం:303రు, ఉత్తరం: కారిడార్. ఈ హద్దుల మధ్య చ.అ.985లు విస్తీర్ణం గల ఫ్లాటున్నూ కామన్ సౌకర్యములు మరియు కామన్ ఏరియాలతో సహా, యస్.సి.నెం: 62314రు గల కరెంటు కనెక్షన్ డిపాజిట్టున్నూ, కరెంట్ ఫిట్టింగ్స్ వగైరా సంపదయున్నూ, సదరు అపార్టుమెంటు బిల్డింగుకు గల యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహాయున్నూ.

CHAANUKYA'S "FIGHT FOR RIGHT"
SRINIVASA RAO.GCH., M.A.,M.A.,M.Sc.,L.L.M
B.V SESHU KUMAR; Sri Rama Krishna. T;
Smt. VENKATA RAMANA.N;
Bharath Chandra. G., Advocates
Block.No.5, Om Sri Sathya Sai Sadan;
Main Road; Pattabhipuram;
Guntur-522006.Cell:9849658005,9390511561

వినుకొండలో భారీ ర్యాలీ లో బొల్లా బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో నిర్వహించిన భారీబైక్ ర్యాలీ లో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలు ర్యాలీలో ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లా ప్రజలకు అభివాదం చేస్తూ, పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి, ప్రజలను ఉద్దేశించి బొల్లా ప్రసంగించారు.

100 శాతం ఓటింగ్ ద్వారానే ప్రజాస్వామ్యం పరిపుష్టం

- లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ మాలకొండయ్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఓటింగ్ 100 శాతం పెరిగేందుకు యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని 'లెట్స్‌ఓట్' ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె.మాలకొండయ్య పేర్కొన్నారు. గత 40 రోజులుగా గుంటూరు నగరంలో ఓటర్లలో ప్రజాస్వామ్య విలువల పట్ల, ఓటు ప్రాధాన్యతను తెలియజేస్తూ వేలాది మందిని ప్రభావితం చేసిన లెట్స్‌ఓట్ ఆర్గనైజేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక లాడ్జిసెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఫస్ట్ ఓటర్స్ అయిన విద్యార్థులు, యువతీ యువకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేదూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయి గుర్తింపు పొందిన లెట్స్‌ఓట్ ఆర్గనైజేషన్ బలోపేతానికి విద్యార్థులు, యువకులు ముందుండి నడిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కెవి భాస్కర్, సీతా రమేష్, వల్లూరి సదాశివరావు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్లర్లు పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: మైక్రో అబ్జర్వ ర్లు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని పోలింగ్ స్టేషనులను పరిశీలిస్తూ సంబంధిత నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలు పొందుపరచాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు భూరేశ్వర నరేంద్ర మరియు శ్రీహరి ప్రతాప్ షాహి అన్నారు. సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, పెదకూరపాడు నియోజక వర్గాలకు సాధారణ పరిశీలకులుగా నియమితులైన బూరె సర్వేశ్వర నరేంద్ర శనివారం మాట్లాడుతూ నియోజక వర్గంలో పోలింగ్ సమయంలో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే 91546 90367 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులను నియమితులైన హరి ప్రతాప్ షాహి పోలింగ్ సమయంలో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే 9154690375 నెం. కి కాల్ చేసి వివరించాలని సూచించారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ: గత 45 రోజులుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారానికి శనివారంతో తెరపడింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు. గత నెల 19 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. పదిమంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నాటి నుండి నేటి వరకు అభ్యర్థులు తమ శక్తి వంచన లేకుండా ప్రచారాన్ని చేశారు. మైకుల ప్రచారం హోరెత్తింది. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన మ్యానిఫెస్టోలను సైతం ప్రచారంలో పొందుపరిచాయి. ప్రధాన పార్టీలు నగదు, మద్యం పంపిణీ చేస్తున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 జరగనున్న పోలింగ్‌కు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓటర్లు పోలింగ్ రోజుని సెలవు రోజులా కాకుండా ఓటు వేయడానికి ప్రత్యేక రోజుగా పరిగణించి తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ఏ సమస్య లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేశామని, వికలాంగుల కోసం ర్యాంప్‌లు కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్ లు పంపిణీ చేయడం జరిగిందని, పోలింగ్ రోజు ఓటరు గుర్తింపు కార్డ్ (ఎపిక్ కార్డ్) తీసురావాలని, ఓటర్ గుర్తింపు కార్డ్ లేకుంటే గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ అధికారులకు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.

ఓటుకు ఈ గుర్తింపు కార్డు అవసరం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు ఓటు వేసే అధికారం ఉన్నప్పటికీ, ఆ పేరు గల వ్యక్తిని తానేనని నిరూపించుకోవాల్సి ఉంటుంది. అందుకోసం ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటరు గుర్తింపు కార్డును అందజేస్తుంది. ఆ గుర్తింపు కార్డుతో ఓటు వేయాలి. ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రత్యామ్నాయంగా 11 రకాల గుర్తింపు కార్డులు చూపి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. 1. పాస్ పోర్టు 2. డ్రైవింగ్ లైసెన్స్ 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీ.ఎస్.యూ లు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఉద్యోగులకు జారీ చేసిన ఫొటోతో కూడిన సర్వీసు గుర్తింపు కార్డులు, 4 బ్యాంకులు జారీ చేసిన పాస్ పుస్తకం, తపాలా కార్యాలయాలు జారీ చేసిన ఫొటో ఉన్న పాస్ పుస్తకాలు, 5. పాన్ కార్డు, 6. ఎన్పీఆర్ కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, 7. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, 8. కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, 9. ఫొటోతో కూడిన పింఛను పత్రం, 10. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, 11. ఆధార్ కార్డు చూపించి ఓటు వేయవచ్చు. కొంత ఆలస్యమైనా ఓపికపట్టి మన భవితవ్యాన్ని నిర్ణయించే ఎన్నికలలో నిజాయితీగా ఓటు వేద్దాం ప్రజాస్వామ్య గౌరవాన్ని పెంచాలని విశాలాంధ్ర విజ్ఞప్తి చేస్తున్నది.

జిల్లాలో 6వేల మంది పోలీసు బలగాలతో భద్రత ఏర్పాట్లు : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద 6000 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, వీరిలో సుమారు 20 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలను కూడా బందోబస్తు విధులకు సిద్ధంగా వుంచడం జరిగినదని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. శనివారం ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ బందోబస్తులో పోలింగ్ కేంద్రాల వద్ద స్టాటిక్ ఫోర్స్, ఎస్సై స్థాయి అధికారితో రూట్ మొబైల్ పార్టీ, సీఐ స్థాయి అధికారితో మండల పరిధిలో స్ట్రైకింగ్ ఫోర్స్, డీఎస్పీ స్థాయి అధికారితో నియోజకవర్గ స్థాయిలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌గా నాలుగంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. వీరిని పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి అదనపు ఎస్పీ స్థాయి అధికారి అదనపు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌తో సిద్ధంగా ఉంచామన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకుని పరిస్థితులను చక్కబరచడానికి క్విక్ రెస్పాన్స్ టీమ్, రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అన్ని పోలింగ్ స్టేషన్ల దగ్గరికి తిరుగుతూ ఉంటాయన్నారు. మాచర్ల నియోజకవర్గానికి ఎస్పీ స్థాయి అధికారిని, ఇతర నియోజకవర్గాలకు అదనపు ఎస్పీ స్థాయి అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తూ ప్రతి నియోజకవర్గానికి వీరికి అదనంగా డీఎస్పీ స్థాయి అధికారులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఓటరు వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడడానికి ప్రయత్నించిన ఎడల వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం : మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలని బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని సూచించారు. స్థానిక ఓ కన్వెన్షన్‌లో శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సంయమనంతో ముందుకెళ్లాల్సిన సమయం వచ్చేసిందని చెప్పారు. ఈ కర్తవ్య నిర్వహణలో కీలకం బూత్ కన్వీనర్లు, బూత్‌ల ఏజెంట్లే అని చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సారథులవుతారని చెప్పారు. ఈ ఎన్నికల తర్వాత మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసేది వైఎస్ జగన్ మోహన్‌రెడ్డేనని స్పష్టం చేశారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి, నాయకులు టీవీ రావు, చందు సాంబశివరావు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆలోచించి ఓటు వేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆలోచించి ఓటు వేయాలని ప్రబుద్ధ రిపబ్లిక్ న్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు అన్నారు. శనివారం ఉదయం తాడేపల్లి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 72,000 కోట్ల ఎస్సీ పట్ల నిధులు దారి మళ్లించారని మండిపడ్డారు. ఎస్సీ వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత అనంత బాబుకి దక్కిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు జగన్ కి ఓటు వేయొద్దని కోరారు. గెలుపు ఓటములను శాసించేది ఎస్సీ, ఎస్టీ, బీసీలే అని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గుర్రం రామారావు, సి.రాజారావు, ఎన్.శంకర్, నల్లపు జాలరావు, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంచినీళ్ల ట్యాంకు స్థలాన్ని ఆక్రమణపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ కాలనీలో 30 సంవత్సరముల నుంచి అన్ని వర్గాల ప్రజలు స్థిర నివాసం ఉంటున్నారు. రైతు కూలీ సంఘం నాయకులు విశ్వ మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ కులాల వారికి ఇళ్ల స్థలంతో పాటుగా మంచినీటి వసతి కోసం రెండు సెంట్లు స్థలం కేటాయించారు. దానిలో చేతి పంపును నిర్మించడం జరిగింది. అప్పటి నుండి ఆ స్థలం అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా మారింది. గత కొద్ది రోజుల క్రితం మంచినీళ్ళ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం అందరూ కలిసి నిర్మాణ పనులు చేపడుతుండగా పక్కనే ఉన్న అధికార పార్టీ నాయకుడు షేక్ ఖాసింవలి అనే వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించాలనే ఉద్దేశంతో కొంతమంది వైసీపీ కార్యకర్తల సహకారంతో నిర్మాణమును పడగొడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ స్థలం నాదేనని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ కనీసం మహిళలు అనే సభ్యత కూడా లేకుండా అసభ్యకర పదజాలంతో బూతులు మాట్లాడుతూ పోలీస్‌ల సహకారంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నరన్నారు. పోలీసు వారి సహకారంతో బెదిరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని బెదిరిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం విచారణ జరిపి షేక్ ఖాసింపై చర్యలు తీసుకుని అన్ని వర్గాలకు ఉపయోగకరంగా ఉన్న నీళ్ల ట్యాంక్ స్థలాన్ని కాపాడి మంచినీళ్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని షేక్ బాంబి, షేక్ జహీరాభి, షేక్ మున్ని, వేల్పూరి రాములమ్మ, మురికిపూడి శిరీష, సంధ్య పోగు ఏసమ్మ, బడేమియా, షేక్ లతీఫ్, షేక్ సైదాబీ, సంధ్యపోగు మార్తమ్మ, కొండరాజు లక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వినుకొండలో జీవీ, మక్కెన విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాధించడం, జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయడం ఖాయమైన అంశాలన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. కనీసం 155-160 సీట్లు గెలిచి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాబోతుందని స్పష్టం చేశారాయన. కూటమి ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే బొల్లా చేసిన అవినీతి సాక్ష్యాధారాలతో సహా నిరూపించడం, అతడు జైలుకు పోవడం కూడా ఖాయమన్నారు. శనివారం ప్రచారం ముగింపు సందర్భంగా వినుకొండలో జీవీ ఆంజనేయులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్నారు. పలు వార్డుల్లో ప్రచార రథంతో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చందాలు వేసుకుని మరీ ఆనాడు రామలింగేశ్వరస్వామి గుడి కి పనులు ప్రారంభించామన్నారు. చంద్రబాబు పుణ్యమా అని వచ్చిన రూ.7 కోట్లతోనే తర్వాత బ్రహ్మనాయుడు కొండపైకి మట్టిరోడ్డు వేశారన్నారు. ఈ ఐదేళ్లలో అక్కడ తారురోడ్డు వేయడం చేతగాని అసమర్థుడు బొల్లా వినుకొండకు అవసరమా అని ప్రశ్నించారు జీవీ. కూటమి వచ్చిన తర్వాత 6 నెలల్లోనే రామలింగేశ్వర స్వామి గుడికి తారురోడ్డును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రూ.159 కోట్లతో శాశ్వత తాగునీటి పథకం పూర్తిచేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీళ్లు ఇస్తామన్నారు. ఎమ్మెల్యే బొల్లా ఎంత దుర్మార్గుడంటే వినుకొండ కొండమెట్లు కూడా మాయించేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఎన్ఎస్పీ స్థలంలో హైదరాబాద్ లాంటి పార్కు, నెంబర్-1 స్టేడియం, చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్, గుర్రం జాషువా గ్రంథాలయం, రూ.3 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం, రూ.3 కోట్లతో షాదీఖానా, రూ.2 కోట్లతో ఎస్సీ భవన్, రూ.2 కోట్లతో బీసీ భవన్ నిర్మించి చూపిస్తానని స్పష్టం చేశారు. వినుకొండలో శాంతిభద్రతలు కాపాడతానని, రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని ఉక్కుపాదంతో తొక్కేస్తామని హెచ్చరించారు. గుట్కా, గంజాయి, బెల్టు షాపులు లేకుండా అరికడతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణదేవ రాయలును ఆశీర్వదించాలని జీవి కోరారు.

విజిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తాను పదవులు, డబ్బు కోసమో రాజకీయాలలోకి రాలేదని, ప్రస్తుత రాజకీయ వ్యవస్థ ప్రక్షాళనే లక్ష్యమని ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ టి.సేవకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పశ్చిమ నియోజకవర్గంలో ఆయన పర్యటించి తన పార్టీ విధి విధానాలు ఓటర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సేవకుమార్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా ఎస్‌హెచ్ఓ ద్వారా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, జనరిక్ మందులు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యునిగా ఉచిత వైద్య సలహాలు అందించటమే కాకుండా మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా..విభజన హామీలు..కెజీ బేసిన్..విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ ఆపడం పోలవరం ప్రాజెక్ట్ వంటి ఎన్నో ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. తాను ఇదే నియోజకవర్గం నుంచి మూడోసారి మీ ముందుకు వస్తున్నానని, ఈ నేపథ్యంలో మీ అమూల్యమైన ఓటును విజిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

రాష్ట్ర అభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : విద్యార్థులు రాష్ట్ర అభివృద్ధిపైన దృష్టి సారించాలని, తద్వారానే అత్యధిక ప్యాకేజీతో కూడిన ఉన్నత ఉద్యోగ అవకాశాలు మన రాష్ట్రంలోనే లభిస్తాయని రాష్ట్ర జ్యుడిషియల్ ప్రివ్యూ కమిటీ చైర్మన్ జస్టిస్ బి.శివ శంకరరావు స్పష్టం చేశారు. వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో శనివారం నిర్వహించిన డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిపైన గురించి కూడా ఆలోచించాలన్నారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి : అదనపు కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 292 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం లాడ్జ్ సెంటర్ లోని ఏ.యల్ బి.ఈ.డి కళాశాల నందు డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి ఏర్పాట్లను అదనపు కమీషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల పర్యవేక్షణ, అధికారుల నుండి అందే ఫిర్యాదులు, సూచనల పర్యవేక్షణకు ఏఎల్ బిఈడి కాలేజిలో కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేశామని తెలిపారు.

బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు వదలుకున్నట్లే : అంబటి

పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి, హఫీస్ ఖాన్, నిమ్మకాయల

విశాలాంధ్ర - సత్తెనపల్లి : కూటమికి ఓటు వేస్తే దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను వద్దనుకున్నట్లేనని, ముస్లీం సమాజం దయచేసి అర్థం చేసుకోవాలని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు, నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణ కార్యాలయంలో కర్నూలు జిల్లా శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్‌తో కలిసి ఆయన పాత్రికేయ సమావేసం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ముస్లిం సామాజిక వర్గానికి జగన్మోహన్ రెడ్డి అండగా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా కూటమికి వేసినట్లేనని వివరించారు. చంద్రబాబుకి తెలుగు దేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అన్నారు. ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే మేనిఫెస్టో 99 శాతం హామీలు అమలు చేసే ప్రజల్లోకి వస్తున్నారని వివరించారు. ఏనాడైనా చంద్రబాబు హామీని అమలు చేసినట్లు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎవరి కాళ్ళయినా సరే పట్టుకొని ముఖ్యమంత్రి కావాలన్నదే బాబు లక్ష్యం అన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గంలో నన్ను, పార్లమెంటులో అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించి, తద్వారా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన అభ్యర్థించారు. గత మెజారిటీ కన్నా ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయమేనని మరోసారి స్పష్టం చేశారు.

కూటమి ఓటమే లక్ష్యం : కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేస్తున్న కూటమికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నామని, కూటమి ఓటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కర్నూలు జిల్లా శాసన సభ్యులు ఎండి ఆఫీస్ ఖాన్ వివరించారు. భారతీయ జనతా పార్టీ, ఆ పార్టీ నాయకులు చాలా స్పష్టంగా రిజర్వేషన్ రద్దు చేస్తున్నామని ప్రకటిస్తున్నారని చంద్ర బాబు నాయుడు మౌనం వదిలి "దీన్ని మేము ఖండిస్తున్నాము అని చెప్పటం లేద న్నారు". కార్యక్రమంలో గుంటూరు ఎఎంసి చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, ముస్లిం సంఘాల వైసీపీ నేతలు తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాల ప్రజలు వైసీపీ వల్ల తీవ్రంగా నష్టపోయారు

విశాలాంధ్ర- వినుకొండ : ఈనెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల ద్వారా ఏపీ దశ దిశ మారనున్నదని టిడిపి అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు. శనివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తో కలిసి విలేకరులతో మాట్లాడారు. వైసీపీపై పెను ప్రజా వ్యతిరేక విప్లవం రానున్నదన్నారు. ఇప్పటివరకు 22 సంస్థల సర్వేల ద్వారా కూటమికి 120 నుండి 150 సీట్లు వరకు రానున్నా యని తెలిపారన్నారు. ప్రధానంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. గత వైసీపీ మేనిఫెస్టో పూర్తిగా అమలు కాలేదని, నేడు టిడిపి మేనిఫెస్టో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జీవీ అన్నారు. ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలు వైసీపీ వల్ల తీవ్రంగా నష్టపోయార న్నారు. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకానికి టిడిపి హయాంలో 650 కోట్లు రాగా. వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లను మార్చివేసి ఆ పథకాన్ని పూర్తిగా ఆపివేసింది అన్నారు. పోలింగ్ రోజు దాడులు జరిపేందుకు వైసిపి అభ్యర్థి బ్రహ్మనాయుడు కుట్రబన్నాడని, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని గెలిపించనున్నారని. మక్కెన అన్నారు. ఈ సమావేశంలో పెమ్మసాని నాగేశ్వరరావు. అయూబ్ ఖాన్. పి పూర్ణ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-అమరావతి: నియంత పాలన నుండి ప్రజా పాలనలోకి అడుగు పెట్టాలంటే కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్మ ఆద్మీ పార్టీ కలిసి ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అమరావతిలోని వివిధ ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరిశ్రమలను తాకట్టు పెట్టి కార్మికులను బానిస సమాజం వైపుకు నడిపిస్తున్న ప్రస్తుత పాలిస్తున్న పాలక వ్యవస్థను గద్దె దింపి ప్రజా హక్కుల కాపాడే ప్రజాస్వామిక పాలన రావాలి అంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువతకు, మహిళలకు తెలియజేశారు. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌ను కంకి కొడవలి గురుపై తమ అమూల్యమైన ఓటు వేసి ఆయా ప్రాంత పరిధిలో ఉన్న శాసన సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గుర్తు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపి ంచి మంచి పరిపాలన అందించేందుకు ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగాల, జొన్నాల విజయాన్ని కాంక్షిస్తూ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లి: ఇండియా కూటమి బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ శాసనసభ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం తాడేపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఉండవల్లి సెంటర్‌లో ప్రారంభమైన ర్యాలీ ఉండవల్లి, తాడేపల్లి, కుంచనపల్లి, వడ్డేశ్వరం, కొలనుకొండ, ఆత్మకూరు, మంగళగిరి, చినకాకాని, కాజా వరకు కొనసా గింది. ఈ సందర్భంగా అభ్యర్థి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ నారా లోకేష్ స్థానికుడు కాదని, 2014 లోని ఆయన నిజస్వరూపం బయటపడి ందని, రెండు మంత్రి పదవులు అనుభవించి, మంగళగిరికి చేసింది శూన్య మన్నారు. 25 వేల మంది పట్టాల కోసం అలమటిస్తుంటే ఒక్క పట్టా కూడా ఇచ్చిన పాపను పోలేదన్నారు. మెగా కార్పొరేషన్ పేరిట ఇంటి పన్నుల భారం, విపరీతంగా పెంచేసి, చెత్త పన్ను వేసి ప్రజలను ఇబ్బంది పెట్టిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల సమస్యలు, స్వర్ణకారుల సమస్యలు డ్రైనేజీ మంచినీటి సమస్యలు పరిష్కరించాలన్నా, మంగళగిరి అభివృద్ధి పథంలో ముం దుకు పోవాలన్నా ఎమ్మెల్యేగా నాకు సుత్తి, కొడవలి, నక్షత్రం, గుర్తుపై, గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాలఅజయ్‌కుమార్‌కి కంకి, కొడవలి, గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామా రావు, సీపీఐ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం నాయకులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, బూరగ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనపు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా కొనసాగేలా పగడ్బందీగా చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర- గుంటూరు కార్పొరేషన్ : జిల్లాలో మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగేలా ఎన్నికల కమి నీళ్ళషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బంధీగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టరేట్ లోని మీడియా సెంటర్ లో కలెక్టర్ , జిల్లా ఎస్పీ తుషార్ దూడి తో కలసి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మద్యం షాపులు మూయించడంతో పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల ప్రచారానికి ఇచ్చిన అనుమతుల గడువు ముగిసిందని, ఎటువంటి ప్రచారాలు నిర్వహించరా దన్నారు. జిల్లాలో 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని . 1,915 పోలింగ్ కేంద్రాల్లో వీరు ఓటు హక్కును వినియోగించు కోనున్నారన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్థులు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియో జకవర్గాలకు 132 మంది అభ్యర్థులు పోటీలో వున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి 2,300 మంది పిఓ లు, 2,300 మంది ఏ పి ఓ లు, 9,800 ఓపిఓ లను శనివారం ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలు కేటాయి ంపు ఉత్తర్వులను జనరేట్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించడం జరిగింద న్నారు. పోలింగ్ అధికారులకు ఆదివారం సంబంధిత నియోజకవర్గంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కేటాయించి పోలింగ్ స్టేషన్ ఉత్తర్వులను అందిస్తారన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తిగా సీసీ టీవీ లు, వీడియో కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని, పోలింగ్ ను ఇబ్బంది పరిచే చర్యలకు పాల్పడితే వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అనివార్య సంఘటనలను అదుపు చేయడానికి క్విక్ రెస్పాన్స్ టీములను అందుబాటులో వుంచామని, ఇప్పటికే మాక్ డ్రిల్ నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు చేరే సమయాన్ని అంచనా వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పోటీలో వున్న అభ్యర్థులు, ప్రజలతో పాటు మీడియా సిబ్బంది పోలీసు వారికి పూర్తి సహకారం అందించాలన్నారు.

పల్నాడు జిల్లా అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమని, పల్నాడు జిల్లా అభివృద్ధి లక్ష్యంగా తాము పని చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ లు అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా నరసరావుపేట పట్టణంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీతో పట్టణం జనసంద్రమైంది. ఈ ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ గోపిరెడ్డి మాట్లా డుతూ వెనుకబడిన పల్నాడు జిల్లా అభివృద్ధికి, నరసరావుపేట నియోజకవర్గం ప్రోభివృద్ధికి తాము అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ప్రజలందరూ ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి తమకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను నెల్లూరు నుండి నరసరావుపేటకు వచ్చినప్పటికీ పల్నాడు ప్రాంత ప్రజలు ఎంతగానో ఆదరించాలని, రాను ఎన్నికల్లో తను గెలిపించాలని కోరారు. సందర్భంగా పట్టణ ప్రజలు, మహిళలు అభ్యర్థులకు పూలమాలలు హారతులతో స్వాగతం పలికారు.

ముగిసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యేల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల ప్రచారం శనివారం గుడివాడ మండలంలో ముగిసింది. గత 45 రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కొడాలి నాని విస్తృతంగా పర్యటిస్తూ గడపగడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరికి మంచి చేసిన సిఎం జగన్‌కు మద్దతుగా నిలిచి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, విద్యా వైద్య రంగాలు బాగుపడాలన్నా, మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డ‌కు, ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ కందుల దుర్గాకుమారి, ఎంపిపి పెయ్యల ఆదాం, వైస్ ఎంపిపిలు కొప్పుల జయరాజు, పూడి సుధాకర్, నాయకులు నగుళ్ల సత్యనారాయణ, మెరుగుమాల కాళీ, మలిరెడ్డి రవి, కొండపల్లి రంగారెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులంతా జగన్‌కు అండగా ఉంటాం

విశాలాంధ్ర - పెడన : నాయి బ్రాహ్మణులను చంద్రబాబు సేవకులుగా చూస్తే వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలకులుగా చూసి ఉన్నత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా పురం కనకరావు అన్నారు పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం పెడన ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనకరావు మాట్లాడుతూ తదన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పల రామును ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావును నాయి బ్రాహ్మణులంతా కలిసి గెలిపించుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చంద్రబాబు దేవాలయాల్లోకి అడుగుపెడితే తోకలు కట్ చేస్తానని అనాడు అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయి బ్రాహ్మణులకు దేవాలయాలలో పాలకులుగా నియమించి ఉన్నత స్థానం కల్పించారని అన్నారు. దేశములో ప్రసిద్ధి చెందిన దేవాలయమైన పెద్ద తిరుపతి దేవాలయములో డైరెక్టర్ గా నియమించి నాయి బ్రాహ్మణుల ఉన్నత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ అంతా అండగా ఉంటారని అన్నారు. పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న ఉప్పాల రాముకు పెడన బంటుమిల్లి కృత్తివెన్ను గూడూరు మండలాల నాయి బ్రాహ్మణుల మద్దతు ప్రకటించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లాపురం కనకారావు కోరారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలవరపు రామకృష్ణ ఉపాధ్యక్షులు పెరగబూరు సూరిబాబు కార్యదర్శి దాలిపర్తి లోకేశ్వరావు కృష్ణా జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు మరకోళ్ళ గౌరవ అధ్యక్షులు ప్రాకర్ల వేణుగోపాల్ బాబు పమిడిముక్కల సర్పంచ్ అముదలపల్లి సుబ్రహ్మణ్యం నిడుమోలు ఏసుబాబు, జిల్లా యువజన నాయకుడు మునగాని కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నరసింహ గణపతి రావు ప్రాకర్ల శివ బయ్యవరపు దుర్గాప్రసాద్ వందలాది మంది నాయి బ్రాహ్మణ సంఘీలు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీపరుడికి ఓటు వేయాలి

విశాలాంధ్ర - పెడన: ఈనెల 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పెడన నియోజవర్గం నుండి పోటీ చేస్తున్న ఎవిబి.బాబు పెడన పట్టణం నేటలపాటి బ్రహ్మపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజ చేసి అనంతరం ర్యాలీగా గుడివాడ రోడ్డు మసీదు వరకు అక్కడనుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. పెడన నియోజవర్గ అభివృద్ధి తన లక్ష్యం అని ఎస్ వి బాబు తెలియజేశారు. చేనేత మరియు కలంకారీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. చేనేత మరియు కలంకారీ కార్మికుల కొరకు కృషి చేస్తానని తెలియజేశారు. మైనార్టీ సోదరుల అవసరాలను ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే పట్టించుకోలేదని తెలియజేశారు. దళితుల అభ్యుదయమే ధ్యేయంగా పని చేస్తానని మాట ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో నోటుకు ఓటు వేయకుండా, మీ కోసం మీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే నిజాయితీపరుడికి ఓటు వేయవలసిందిగా సూచించారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేస్తానని తెలియ చేశారు

44వ వారం కొనసాగిన అన్నసంతర్పణ

విశాలాంధ్ర - అవనిగడ్డ : జనసైనికులు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 44వ వారం కొనసాగింది. ఆంధ్రుల ఆపద్బాంధవుడు పెదౌంచెం డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గుంకిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 44 వ శనివారం కరెంట్ వీరయ్య మనుమడు బింటు ఆర్ధిక సహకారంతో అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో 250 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, మద్దెల అజయ్ కుమార్, కొప్పనాతి సాయి బాబు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావులతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

శ్రీకృష్ణయాదవ సంఘంచే మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లి హరికుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో మోటాపల్లి శ్రీరామప్రసాద్ కార్యాలయం వద్ద శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేశ్వరరావు3 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఉప్పల ప్రద్యుమ్నబాబు సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురనేని కోటేశ్వరరావు, సూరం చలపతిరావు, చెరుకూరి రాంబాబు, ఎం.అప్పారావు, చిలంకుర్తి తిరుమలరావు, ఓరుగంటి సూరిబాబు, కునుకుర్తి మల్లికార్జునరావు, శరత్‌రెడ్డి, జాజుల తాతారావు, కంతేటి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించండి

టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీ కాంత్ కలిసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో 20 ఏళ్లుగా జరుగుతుందో ప్రతి ఒక్కరికి తెలుసు, చరిత్ర కలిగిన గుడివాడ పరిస్థితులు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. నిన్న వచ్చిన గంటసేపు వర్షానికే ప్రజలు పడుతున్న అగచాట్లు, దారుణంగా ఉన్నాయన్నారు. త్రాగునీటి కష్టాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందన్నారు త్రాగునీరు సక్రమంగా లేక నియోజకవర్గం అంతా అలమటిస్తున్నారు. ఏడాదిలో రెండు రోజులు అధికారులతో రివ్యూ చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవి, కానీ కొడాలి నాని రాజకీయాలకు గుడివాడలో 20ఏళ్ల పాటు ఒక తరం మొత్తం నష్టపోయిందన్నారు. సమస్యలు లేని వార్డు గానీ, గ్రామం గాని లేదన్నారు. ఏడాదిన్నరలో గుడివాడ నియోజకవర్గంలో 60వేల కుటుంబాలను కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజల బాధలు చూస్తే గుండె తరుక్కు పోతుందన్నారు. ప్రజల అవసరాలు తెలియని వ్యక్తి, మనకు అవసరమా అన్నారు. ఎన్నికలప్పుడు నిప్పకు ఒకసారి వచ్చి కుటుంబాలను సర్వ నాశనం చేస్తుంటారు. కన్న బిడ్డలపై ఓట్లు వేసే సిద్దితి దిగజారిపోయారు. గుడివాడలో ఉన్న కొద్దిపాటి అభివృద్ధి కూడా ఎన్టీఆర్, రావి శోభనాద్రి చౌదరి, రావి వెంకటేశ్వరరావు కృషి ఫలితమేన్నారు. అధికారంలో లేకపోయినా నేను చేసిన కార్యక్రమాల్లో పదో వంతు కూడా చేయలేకపోయారు. ఈసారి మార్పు రాకుంటే, ఇక గుడివాడ సంగతి అంతే, గుడివాడను బాగు చేసుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గుడివాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారికి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామన్నారు. కాలువల్లో పూడికలు తీయించి, రైతులందరికీ సాగునీరు అందిస్తాం. ముస్లిం షాదీఖాన పూర్తి చేస్తాం. ప్రజలు మాటలు కాదు అభివృద్ధి కోరుకుంటున్నారు, నాని వల్ల ఏం కాదని ప్రజలు అభిప్రాయానికి వచ్చారు. మీ ఓటుతో జగన్, కొడాలి నాని లాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. మీ అమ్యూల్యమైన ఓటును సైకిల్, గ్లాసు గుర్తులపై వేసి గెలిపించాలని కోరారు. పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విజయయాత్రలా సాగిన బుద్ధప్రసాద్ రోడ్ షో

అడుగడుగునా ఘన స్వాగతాలు, పూలవర్షం కురిపించిన ప్రజానీకం

విశాలాంధ్ర - చల్లపల్లి : ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శనివారం కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలసౌరి, మండలి బుద్ధప్రసాద్ల రోడ్ షో విజయ యాత్రలా సాగింది. చల్లపల్లి మండలం రామానగరం దళితవాడ వద్ద మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి రోడ్ షో ప్రారంభించారు. చల్లపల్లిలో దళితవాడ, ఎస్సీ కాలనీ, రాధానగర్, బైపాస్ రోడ్, కోమలానగర్, నారాయణరావునగర్, గ్రహారంవీదుల ప్రధాన సెంటరుకు చేరుకుని బందరు రోడ్, పొట్టిశ్రీరాములు వీధి, బస్టాండ్ సెంటరు, పదమరవీధిల మీదుగా రోడ్ షో పాగోలు చేరింది. చల్లపల్లిలో అడుగడుగునా బుద్దప్రసాద్, బాలసౌరిలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాగోలులో ఘన స్వాగతం పలుకగా, మేకావారిపాలెంలో పూలవర్షం కురిపించడంతో పాటు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సందడి చేశారు. చల్లపల్లి, పాగోలు, మేకావారిపాలెంతో పాటు రాముడుపాలెం, నాదెళ్లవారిపాలెం, నడకుదురు, పురిటిగడ్డ, యార్లగడ్డ, నిమ్మగడ్డ, పాతనడకుదురు, వెలివోలు గ్రామాల్లో బుద్దప్రసాద్ రోడ్ షో అట్టహాసంగా జరిగింది. ప్రతి గ్రామంలోనూ బుద్దప్రసాద్ను పూలమాలలు, బొకేలు, దుశ్శాలువాలతో సత్కరించి హారతులుపట్టారు.

పూలవర్షం కురిపించి దారిపొడవునా పూలుచల్లి రోడ్ షోను ముందుకు తీసుకువెళ్లారు. చల్లపల్లిలో రావెళ్ల ఉదయ్ కుమార్, నిడమానూరి దిలీప కుమార్, మేకావారి పాలెంలో యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణల ఆధ్వర్యంలో గజమాలలతో సత్కరించారు. వెలివోలులో వేములమడ కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి. సాయంత్రం ఐదు గంటలకు ప్రచారాన్ని వెలివోలులో ముగించారు. టీడీపీ నేతలు మొర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పైడిపాముల కృష్ణకుమారి, ముమ్మనేని నాని, నజ్జు చలపతిరావు, చోడగం విమల్ కృష్ణ, మొర్ల శివ, పింది రేవతి, ఎంపీపీ కోట విజయ రాధిక, డాక్టర్ యార్లగడ్డ రమేష్బాబు, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, మాలెంపాటి శ్రీనివాసరావు, మేకా బంగారుబాబు, రాజులపాటి అంకమ్మ, నర్సింహ్ వేములమడ రజిత, కొల్లూరి కోటేశ్వరరావు, డొక్కు నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో ముగిసిన వెనిగండ్ల రాము ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ,పార్టీ శ్రేణులతో కలిసి వెనిగండ్ల రాము బైక్ ర్యాలీని ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ, నెహ్రూ చౌక్, కోగంటి రాజబాబయ్య చౌక్, ఆర్డీ కార్యాలయం రోడ్డు, బేతవోలు కొత్త బ్రిడ్జి మీదుగా, ఓవర్ బ్రిడ్జి, విజికె స్కూల్ సెంటర్, బస్టాండ్, ఓల్డ్ బైపాస్ రోడ్, ముబారక్ సెంటర్, మార్కెట్ సెంటర్ల మీదుగా తిరిగి ప్రజా వేదిక వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాజకీయ స్వార్థానికి కొందరు చెబుతున్న బయట మాటలు నమ్మవద్దన్నారు. ఎవరైతే మన గుడివాడ మారుస్తారో అని మీరు భావిస్తారో, ఆయనే నమ్ముతారో వారికే ఓటు వెయ్యండన్నారు. పోలింగ్‌లో మొదట 6 నెంబర్‌లో గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపిగా వల్లభనేని బాలశౌరి, రెండవసారి 4వ నెంబర్‌లో ఉండే సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దనేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్యచౌదరి, గుడివాడ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రతిభకు బహుమతులు

విశాలాంధ్ర-పెడన: పెడన తమ పూర్వ విద్యార్థులందరూ ఒక సంఘంగా ఏర్పడి గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు చందన నారాయణరావు అన్నారు పడవ తరగతిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అత్యధిక మార్కులు సాధించిన కురుమ సాత్విక వార్ల అన్నపూర్ణాదేవి పిచ్చుక హారిక భూసం జయభాషిత నల్ల మోహన దుర్గ మణికంఠ లకు అదే స్కూల్లో 1975.. 76 టెన్త్ క్లాస్‌లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు కొల్లూరి నాగభూషణం సిద్దినేని భాస్కరరావు రవీంద్ర ప్రసాద్ మల్లయ్య రాధాకృష్ణులు పట్నంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో 3000 రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు మెడల్స్ అందజేశారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను సన్మానించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాట వేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఊరుకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

అక్రమ సంపాదనదారులకు ఓట్లా ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రజాప్రతి నిధులుగా ఎవరిపైనా కూడా అవినీతి మచ్చ లేకుండా ప్రతి ఒక్కరూ కూడా నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా, అటువంటి నియోజకవర్గంలో మొదటి సారి అవినీతి, అక్రమాలు చేసి ఎం.ఎల్.ఎ ఒక్క సింహాద్రి రమేష్ బాబు మాత్రమేనని కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సహజ వనరులైన ఇసుక, మట్టి దోపిడీ చేసి అక్రమంగా కోట్ల రూపాయలు గడించారన్నారు. చివరికి సముద్రం ఒడ్డున ఉండే నల్ల ఇసుకను కూడా అమ్ముకున్న ఘనత సింహాద్రి రమేష్ బాబుదేనన్నారు. ఇటువంటి అవినీతి పరుడిని మనం ప్రోత్సహిద్దామా అని ప్రజలను బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాలు ఉన్న గొప్ప పేరును అభివృద్ధి చేసిన ఘనత సింహాద్రి రమేష్ బాబుకే దక్కిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో కేసులు చేధించిన పోలీసులు అవనిగడ్డ నియోజకవర్గంలో నాలుగేళ్ల క్రితం హత్య గావించబడిన డాక్టర్ శ్రీహరి రావు కేసును ఇప్పటి వరకు ఎందుకు ఛేదించలేకపోయారని బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ దరిచేరనివ్వకండి అని బుద్ధప్రసాద్ ప్రజలను తెలిపారు.

కూటమికి మార్గదర్శకం వేకనూరు : జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు కూటమిగా ఏర్పడక ముందే వేకనూరు గ్రామం కూటమికి మార్గదర్శకంగా నిలిచిందని బుద్ధప్రసాద్ అన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి పంచాయితీ ఏర్పాటు చేసుకున్నారని బుద్ధప్రసాద్ అన్నారు. గ్రామానికి మంచి చేయడానికి కలిసిన సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, వారికి విధులు నిధులు లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయితీ వ్యవస్థకు పునరుజ్జీవనం కల్పిస్తామని, పంచాయితీలు కళకళలాడేలా చేస్తామన్నారు. వేకనూరు పంచాయితీ పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని, వేకనూరు గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు.

బాబుకు వ్యాపార భాగస్వామి విషయం లోకే పట్టించుకోకపోతే సాధారణ ప్రజల సంగతి ఏమిటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించకుండా పోలీసు రాజ్యాన్ని సృష్టించారని మండలి బుద్దప్రసాద్ అన్నారు. దివిసీమ ప్రజల జీవనాడి అయిన పులిగడ్డ ఆక్విడెక్టు మరమ్మత్తులు చేయకుండా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేయాలని చూశారని, మురుగు కాలువల మరమత్తులు చేయకుండా చేసినట్లు పుస్తకాల్లో బిల్లులు చూపించి కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. అలా స్పందించిన కోట్లతో ఓట్లు కొనడానికి వైసిపి నాయకులు వస్తున్నారని తెలిపారు. అటువంటి పాపపు సంపాదన, అక్రమ సంపాదనను ప్రజలు

తండ్రి విజయం కోసం చిన్న కుమార్తె ప్రచారం

విశాలాంధ్ర - అవనిగడ్డ : తండ్రి విజయం కోరుతూ మండలి చిన్నకుమార్తె అవని ఇంటింటి ప్రచారం నిర్వహించి మహిళలకు బొట్టు పెట్టి ఓట్లను అభ్యర్ధిస్తున్నది. అవనిగడ్డ 2 వ వార్డులో మచిలీపట్నం పార్లమెంట్ కూటమి జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌ల విజయం కోరుతూ మండలి కుమార్తె అవనిజ అవనిగడ్డ 2 వ వార్డులో, అశ్వరావుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పంట్రాజు లంకమ్మ ప్రసాద్ ల ఆధ్వర్యంలో జనసేన, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, యాసం చిట్టిబాబుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మెగా డిఎస్సీపై తొలి సంతకం, ఆర్.టి.సిలో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం, ప్రతి సంవత్సరం ఒక్కో బిడ్డకు 15వేల చొప్పున, సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు పెట్టుబడి, ఉచిత ఇసుక, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కొళాయి కనెక్షన్, బీసీ రక్షణ చట్టం, చేనేతకు 200 యూనిట్లు మరమగ్గాలు ఉంటే 500 యూనిట్లు విద్యుత్ ఫ్రీగా అందిస్తామన్నారు. వీటితో పాటు పేదలకు నాణ్యమైన ఇంటి నిర్మాణం, విదేశీ విద్య పథకం, పెళ్లి కానుక లక్ష రూపాయలు, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్, పండుగ కానుకలు వంటివి అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు సింహాద్రి పవన్ (ఎస్.పి), ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, కటికల వసంత్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్‌లు ఘంటశాల కన్నయ్య, అడపా శ్రీను, రామచంద్రాపురం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మత్తి మాధవ కృష్ణయ్య, తెలుగుదేశం వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ, మత్తి అజయ్, అన్నపురెడ్డి వెంకట స్వామి, తెలుగు మహిళలు, వీర మహిళలు, జనసైనికులు, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

శ్యామశాస్త్రి, త్యాగరాజులకు స్వర నీరాజనాలు

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : సంగీత త్రయంలో వాగ్గేయకారులైన త్యాగరాజు, శ్యామశాస్త్రి ల జయంతిని పురస్కరించుకొని సంగీత విద్వాంసులు త్యాగరాజు, శ్యామశాస్త్రి కృతులతో స్వర నీరాజనాలర్పించారు. శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి శనివారం సాయంత్రం సత్యనారాయణ పురంలోని సమితి కార్యాలయం లో త్యాగరాజు శ్యామశాస్త్రిల చిత్రపటాలకు పూజాదికములను నిర్వహించి వాద్య, సంగీత నాదార్చనను నిర్వహించారు. శ్యామశాస్త్రి(వెంకట సుబ్రహ్మణ్యం) 1762, త్యాగరాజస్వామి 1767 లలో తమిళనాడులోని తిరువారూర్ లో ఈ ఇద్దరు తెలుగువారూ జన్మించారు. శ్యామకృష్ణ ముద్రతో శ్యామశాస్త్రి దాదాపు 300 పైబడి కృతులు, త్యాగరాజనుత ముద్రతో త్యాగరాజస్వామి 800 పైబడి కృతులు స్వీయానుభవ భావనలతో గాంధర్వగాన మధురామృతాన్ని అలౌకికానుభూతిని పొందుతూ సంస్కృతాంధ్ర భాషలలో రచించి భగవత్సాక్షాత్కారాన్ని పొంది వాటిని మనకు అందించారు. విద్వాంసులు ఆ రచనలతో తమ తమ ప్రజ్ఞ, ప్రతిభలను చూపించుకుంటూ అఖండ కీర్తి, కనకములతో జీవనం సాగించటం జరుగుతుంది. నగర, నగరేతర పేరు గడించిన, గడిస్తున్న ప్రముఖ, వర్ధమాన సంగీత విద్వాంసులు శ్యామశాస్త్రి కృతులు కనక శైల విహారిణి, సరోజ దళ నేత్రి, శంకరి శంకురు, హిమాద్రి సుతే పాహిమాం, పాలించు కామాక్షి, త్యాగరాజ కృతులు సంగీత జ్ఞానము, నాద లోలుడై, ఎంత వేడుకొందు, జ్ఞాన మొసగరాద, ఇంత సౌఖ్యమని నే వంటి ఇత్యాది కీర్తనలను భక్తి పారవశ్యంతో పాడుతూ, వీణా వాయిద్యాలతో వాయిస్తూ స్వరరాగ సుధా రసాన్ని పంచారు. కార్యక్రమాన్ని సమితి కార్యదర్శి సి.వి.రావు, చిట్టా రామలక్ష్మిలు నిర్వహించారు.

వైసీపీ అభ్యర్థి ఆసిఫ్‌ను గెలిపించండి

పశ్చిమ ప్రజలకు జనసేన నాయకుడు షేక్ గయాజుద్దీన్ పిలుపు

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : పేదవాడికి ధనవంతుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల పోరాటంలో పేదవాడైన వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్ ని గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ పిలుపు నిచ్చారు. శనివారం భవానీపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ కనీసం 20000 మెజార్టీతో గెలుస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి దిగుమతి అయిన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ఇక్కడి స్థానికులకు అవసరం లేదని, స్థానికుడైన వైసిపీ అభ్యర్థి ఆసిఫ్ తోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. పొత్తులో భాగంగా కూటమి తరుపున పశ్చిమ సీటును బిజెపికి కేటాయించారని, అయితే బిజెపి అభ్యర్థి విజయానికి జనసేన నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, గాలికి వదిలేసారని ఘాటుగా విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువగా మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాపులు ఉన్నారని, వీరందరూ రానున్న ఎన్నికల్లో ఆసిఫ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఐజా విజ్ఞప్తి చేశారు. ఎక్కడో నుంచో దిగుమతి అయిన సుజనా చౌదరి అవసరం ఇక్కడ ప్రజలకు లేదని అన్నారు. అనేక సమస్యలు ఉన్న పశ్చిమ నియోజక వర్గమును స్థానికులే సరైన రీతిలో అభివృద్ధి చేయగలరని అన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని గెలిపించడం ఎంత అవసరమో, విజయవాడ పశ్చిమ లో ఆసిఫ్ ను గెలిపించడం కూడా అంతే అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో పోతిన మహేష్ జనసేనపార్టీ వ్యవహారాలపై కొన్ని నిజాలు మాట్లాడారన్నారు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఆసిఫ్ గెలుపుతోనే సామాన్యుడికి న్యాయం జరుగుతుందని ఐజా స్పష్టం చేశారు.

రాజధాని నిర్మాణం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర - బంటుమిల్లి : ఆంధ్ర రాష్ట్ర రాజధాని నిర్మాణం టిడిపి ,జనసేన కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త పసుపులేటి లక్ష్మణస్వామి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని సముద్ర తీరగ్రామాలలో బీజేపీ, జనసేన బలపరచిన టిడిపి పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, బందరు పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ల ఎన్నికల గుర్తులైన సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై తమ పవిత్రమైన ఓటుముద్రను వేసి అఖండ మెజారిటీతో గెలిపించి ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని మల్లేశ్వరం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి లక్ష్మణస్వామి ఓటర్లను అభ్యర్థించారు. లక్ష్మణస్వామి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఎక్కడ కనీవినీఎరుగని అంతం ఆంధ్రరాష్ట్రానికి రాజధాని లేకపోవడం అన్నారు. ఆంధ్రరాష్ట్రానికి రాజధాని రావాలన్నా, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలన్నా కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, ప్రతిఒక్కరు ఆలోచించి ఓటువేయాలని పిలుపు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ పుప్పాల నారాయణరావు పాల్గొన్నారు.

సరికొత్త జడ్-సీరీస్ ఇంజన్‌తో మారుతి సుజుకీ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ఉత్సాహవంతమైన యువత కోసం రూపొందించబడిన ఎపిక్ న్యూ స్విఫ్ట్ కొత్త ప్రమాణాలను సృష్టించి, తమ పూర్వీకుల కంటే తమ గౌరవప్రదమైన వారసత్వంపై సిద్ధమైందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గొప్ప సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ హిసాషి టకేయుచి మాట్లాడుతూ 2005లో ఇది ప్రారంభమైన నాటి నుండి, స్విఫ్ట్ బ్రాండ్ ఇండియన్ ఆటోమోటివ్ దృశ్యంలో శ్రేష్ఠతకు చిహ్నంగా నిలిచిందన్నారు. ప్రీమియం హ్యాచ్ బాక్ విభాగంలో మార్పుకు మార్గదర్శకంగా నిలిచిన రియల్ లక్షలాది కస్టమర్ హృదయాలను దోచుకుందన్నారు. పార్థ బెనర్జీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మార్కెటింగ్ అండ్ సేల్స్ మారుతి సుజుకీ మాట్లాడుతూ భారతదేశంలో 29 లక్షలకు పైగా కస్టమర్స్ తో, స్విఫ్ట్ బ్రాండ్ పేరు కస్టమర్స్ హృదయంలో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుందన్నారు. ఎపిక్ న్యూ స్విఫ్ట్ పరిచయంతో, మేము అరు ఎయిర్ బ్యాగ్స్, అన్ని సీట్స్ కోసం 3 పాయింట్ సీట్ బెల్ట్స్, ఈఎస్ పీ మరియు ఈబీడీతో ఏబీఎస్, హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి భద్రతా ఫీచర్స్ సమూహంతో, కొత్త స్విఫ్ట్ వాహనంలో ఉన్న వారి భద్రతను నిరంతరంగా పెంపొందించడానికి మా నిబద్ధతను ఉదాహరిస్తోందన్నారు.

అపోలో టైర్స్ కొత్త టీవీసీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్) : అపోలో విరాట్ టైర్‌ను నేటి ప్రగతిశీల రైతులకు సమ్మిళితమైన తోడుగా ప్రదర్శించే రీతిలో ఆకర్షణీయమైన టెలివిజన్ వాణిజ్య ప్రకటనను అపోలో టైర్స్ అందిస్తుంది. ఆధునిక వ్యవసాయం యొక్క మార్గదర్శక సారాంశానికి ప్రతీకగా నిలిచిన విరాట్ వెనుక ఉన్న రహస్యాన్ని వెలికితీసేందుకు ఒక ఉత్కాహభరితమైన జర్నలిస్ట్ అన్వేషణను ప్రారంభించడాన్ని కథనం అనుసరిస్తుంది. ఫోన్ సహాయం ఆధునిక పర్యవేక్షణ నుండి ఖచ్చితమైన నీటిపారుదల వ్యవస్థల వరకు ఆధునిక సాంకేతికతల శ్రేణిని చూసిన ఆమె, ఆధునిక పొలాల ద్వారా ప్రయాణిస్తున్నప్పుడు ఆమె ఉత్సుకత మరింత తీవ్రమవుతుంది. విరాట్ అనేది రైతు పేరు కాదు, అపోలో విరాట్ టైర్ల ద్వారా పురోగతి, మార్పు యొక్క స్వరూపం. ఈ వెల్లడి రైతులను ఆవిష్కరణలను స్వీకరించడానికి, వ్యవసాయంలో పరివర్తనాత్మక మార్పును అందించడంలో అపోలో విరాట్ టైర్ల యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

ముగిసిన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ పామర్రు కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఎన్నికల ప్రచారం మండలంలోని యలమర్రు గ్రామంతో ముగిసిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని వసంత్ చౌదరి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పునుకొల్లు వెంకట రత్న ప్రసాద్ (పాపాయి), కొడాలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.